


Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 191 | గురువారం 01 జనవరి 2026 | పేజీలు : 10 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




## “ఏ ఫర్ ఆంధ్రా”...

- ‘మనీకంట్రోల్’ ఇదే చెబుతోంది
- మనీకంట్రోల్ 2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్ విడుదల
- ఏ-జడ్ లిస్ట్‌లో ‘ఏ’ ఫర్ ఆంధ్రా అంటూ ఏపీకి ప్రత్యేక గుర్తింపు
- ఇండియాస్ న్యూ టెక్ డార్లింగ్ ఏపీనే అన్న మంత్రి నారా లోకేశ్
- రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి ఇది నిదర్శనమని ట్వీట్

2లో

# 2026లో రెట్టింపు అభివృద్ధికి హామీ...

- ప్రజలకు సీఎం చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు
- 2025 ఏడాది విధ్వంసం నుంచి వికాసం వైపు గొప్ప మలుపు అని వ్యాఖ్య
- డబుల్ డిజిట్ వృద్ధి, గూగుల్ వంటి పెట్టుబడులు సాధించామని వెల్లడి
- 2026లో రెట్టింపు సంతోషం, అభివృద్ధి అందిస్తామని హామీ
- ప్రజల సహకారంతోనే ఈ ప్రగతి సాధ్యమైందని కృతజ్ఞతలు



అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 31

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన 2025 సంవత్సరం కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నో మైలురాళ్లను అధిగమించిందని, రాబోయే ఏడాదిలో ప్రజలకు రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివ ృద్ధి అందించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. 2025 సంవత్సరం పనితీరును సమీక్షిస్తూ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. “2025 కేవలం ఒక గడిచిన సంవత్సరం కాదు, నాటి విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్‌ను వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపు” అని ఆయన అభివర్ణించారు. ఎన్నో సవాళ్లను అధిగమించి డబుల్ డిజిట్ వృద్ధి సాధించామని, పెట్టుబడిదారుల్లో విశ్వాసం

- మిగతా 2లో..



## కొత్త ఏడాదిలో అంగన్‌వాడీల్లో అల్పాహారం

- సీఎం నిర్ణయం మేరకు నిధులు సమకూర్చాలంటూ ఆదేశాలు

హైదరాబాద్- సూర్య వాస్తవం, డిసెంబర్ 31

నూతన సంవత్సరంలో నూతన కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. రాష్ట్రంలోని అంగన్‌వాడీల నుంచే వీటిని ప్రారంభించాలని ఆయన యోచిస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, గ్రామాలు, గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లోని అంగన్‌వాడీలను నాలుగు విభాగాలుగా వర్గీకరించాలంటూ సీఎం ఉన్నతాధికారులను ఆదేశించారు. పిల్లల్లోని పోషకాహార లోపం, రక్తహీనత తదితర రుగ్మతలను గుర్తించి, భౌగోళిక ప్రాంతాలకు అనుగుణంగా అంగన్‌వాడీల్లో పోషక విలువలతో కూడిన అల్పాహారాన్ని అందించాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖకు సూచించారు. ఇప్పటి వరకు ఆయా కేంద్రాల్లో ఉదయం పూట పాలు, ఇతర తినుబండారాలనే

- మిగతా 2లో..



## వైఎస్ హయాంలోనే ఉపాధి చట్టానికి బీజం

- వైఎస్ఆర్ తెచ్చిన స్కీమ్‌కు.. మోదీ తెచ్చిన చట్టానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది: షర్మిల
- నరేగా చట్టాన్ని మార్చి కేంద్రం పేదల పొట్టకొడుతోందంటూ ఫైర్
- గ్రామసభల నిర్ణయాధికారాన్ని ఢిల్లీ చేతుల్లో పెట్టడం అన్యాయం అని ఆవేదన
- వీబీ జీ రామ్ జీ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్
- అన్ని జిల్లాల్లో భారీ ఎత్తున నిరసనలకు కాంగ్రెస్ పిలుపు

2లో











## గ్రామీణ ప్రాంతాల్లో త్రీ ఫేస్ సరఫరాకు చర్యలు

- విద్యుత్ సంస్థల డైరీల ఆవిష్కరణలో సిఎస్ విజయానంద్

2లో


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి



# 2026లో రెట్టింపు అభివృద్ధికి హామీ...

(మొదటిపేజీ తరువాయి)

పునరుద్ధరించామని తెలిపారు. గూగుల్ వంటి భారీ సంస్థల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, క్వాంటం టెక్నాలజీకి పునాదులు వేశామని పేర్కొన్నారు. అదేవిధంగా 'మొంథా' తుఫాను వంటి ప్రక ృతి వైపరీత్యాలను సమర్థంగా ఎదుర్కొని ప్రజలకు సకాలంలో సహాయం అందించినట్లు గుర్తుచేశారు. ఈ విజయాల వెనుక నిబద్ధతతో పనిచేసిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారని ప్రశంసించారు. అయితే, వీటన్నింటికన్నా ప్రజలు తమపై ఉంచిన నమ్మకం, సహకారమే ఈ ప్రగతికి అసలైన చోదక శక్తి అని చంద్రబాబు అన్నారు. 2026లో పాలనలో వేగాన్ని పెంచి "హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ" లక్ష్యాన్ని చేరుకోవడంలో మరిన్ని అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. ఈ సూర్తితో నూతన సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని మనసారా కోరుకుంటూ, ప్రజలందరికీ హ్యాపీ న్యూ ఇయర్ చెప్పారు.

## కొత్త ఏడాదిలో అంగన్‌వాడీల్లో అల్పాహారం

(మొదటిపేజీ తరువాయి)

పిల్లలకు ఇచ్చేవారు. ఇప్పుడు కొత్త స్కీమ్ ప్రారంభమైతే ఉప్మా, కిచిడీ, కోడిగుడ్డుతో చేసిన అల్పాహారాలను అందించాలని ముఖ్యమంత్రి ఆ శాఖ ఉన్నతాధికారులకు సూచించినట్టు సమాచారం. ఇందుకు అవసరమయ్యే బడ్జెట్‌ను అంచనా వేసి, ఆ మేరకు నిధులను సమకూ ర్చాలంటూ ఆయన ఆర్థికశాఖను ఆదేశిం చారు. ఆ ప్రక్రియ ంతా పూర్తయితే జనవరి నుంచే అల్పాహార పథకాన్ని అమలు చేస్తామని సీఎంవో వర్గాలు తెలిపాయి.

## వైఎస్ హయాంలోనే ఉపాధి చట్టానికి బీజం

**- వైఎస్ఆర్ తెచ్చిన స్కీమ్‌కు.. మోదీ తెచ్చిన చట్టానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది: షర్మిల**

**- నరేగా చట్టాన్ని మార్చి కేంద్రం పేదల పొట్టకొడుతోందంటూ ఫైర్**

**- గ్రామసభల నిర్ణయాధికారాన్ని ఢిల్లీ చేతుల్లో పెట్టడం అన్యాయం అని ఆవేదన**

**- వీబీ జీ రామ్ జీ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్**

**- అన్ని జిల్లాల్లో భారీ ఎత్తున నిరసనలకు కాంగ్రెస్ పిలుపు**

**అమరావతి– సూర్య వాస్తవం, డిసెంబర్ 31**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం )లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి క ృషితో, కాంగ్రెస్ హయాంలో ఈ చట్టానికి బీజం పడిందని, దేశానికే ఆదర్శంగా నిలిచిన ఈ పథకాన్ని ప్రధాని మోదీ నిర్వీర్యం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. గత 20 ఏళ్లలో ఉపాధి హామీ ద్వారా రాష్ట్రానికి లక్షల కోట్లు నిధులు వచ్చాయని, పేదలకు అండగా నిలిచిన ఈ పథకానికి మోదీ ప్రభుత్వం 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకొచ్చిన కొత్త చట్టం తూట్లు పొడుస్తోందని షర్మిల విమర్శించారు. కాంగ్రెస్ తెచ్చిన చట్టానికి, బీజేపీ తెచ్చిన కొత్త చట్టానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఎద్దేవా చేశారు. కొత్త చట్టం ప్రకారం ఉపాధిని హక్కుగా కాకుండా, కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఆధారపడేలా మార్చారని ఆమె మండిపడ్డారు. గ్రామసభలకు ఉండాల్సిన నిర?యాధికారాన్ని ఢిల్లీ చేతుల్లో పెట్టారని, 100 రోజుల పని దినాలను కుదించి, నిధుల భారాన్ని రాష్ట్రాలపై మోపడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి 60 రోజులు పని లేకుండా చేయడం, ఎంపిక చేసిన ప్రాంతాల్లోనే పనులు కల్పించడం వంటి నిబంధనలు పేదలకు అన్యాయం చేయడమేనని షర్మిల పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులకు, కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేందుకే కేంద్రం ఈ కొత్త విధానాన్ని తెచ్చిందని విమర్శించారు. ఈ 'నల్లచట్టాన్ని' వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఏపీసీసీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమె ప్రకటించారు. ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, ఇతర పార్టీలను కలుపుకుని ఉద్యమాన్ని ఉద్ధ ృతం చేస్తామని హెచ్చరించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో త్రీ ఫేస్ సరఫరాకు చర్యలు

**- విద్యుత్ సంస్థల డైరీల ఆవిష్కరణలో సిఎస్ విజయానంద్**

**అమరావతి - సూర్య వాస్తవం, డిసెంబర్ 31**

గ్రామీణ ప్రాంతాల్లో త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. ఎపిసిపిడిసిఎల్ 6వ వార్షికోత్సవం, విద్యుత్ సంస్థల నూతన సంవత్సర డైరీ, కేలండర్ల ఆవిష్కరణ కార్యక్రమం విజయవాడలో బుధవారం జరిగింది. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. 2026లో యూనిట్ ధర రూ.4.60 పైసలు, 2029 నాటికి రూ.4 ఉండే లక్ష్యంతో ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేయాలని చెప్పారు. 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. జెన్‌కో పనితీరు గణనీయంగా మెరుగుపడిందన్నారు. కొండ, గిరిజన ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ అందిస్తున్నామని వెల్లడించారు. జెన్‌కో ఎమ్‌డి ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యుత్ అవసరాల్లో 40-50 శాతం విద్యుత్ జెన్‌కో సరఫరా చేస్తుందని చెప్పారు. ట్రాన్స్‌కో జెఎమ్‌డి జి సూర్యసాయి ప్రవీణ్ చంద్ర మాట్లాడుతూ.. డిస్కమ్‌ల పరిధిలో కొత్తగా 27 సబ్‌స్టేషన్లను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎమ్‌డి టి శివశంకర్ మాట్లాడుతూ.. సిబ్బందిని బలోపేతం చేసేందుకు, భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. సిపిడిసిఎల్ సిఎమ్‌డి పి పుల్లారెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థల మధ్య సమన్వయం పెంచుతూ వివిధ ప్రాజెక్టులను అమలు చేస్తున్నామని చెప్పారు. నెడ్‌క్యాప్ ఎమ్‌డి ఎం కమలాకర్ బాబు మాట్లాడుతూ.. 2029 నాటికి నిర్దేశించుకున్న ఇంధన సామర్థ్య లక్ష్యాలను చేరుకోవడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరెక్టర్ జి విజయలక్ష్మి మాట్లాడుతూ.. విద్యుత్ ప్రమాదాలను అరికట్టి భద్రతా ప్రమాణాలను పాటించడంపై ద ృష్టి సారించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కమ్‌ల డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# "ఏ ఫర్ ఆంధ్రా"...

**– 'మనీకంట్రోల్' ఇదే చెబుతోంది**

**- మనీకంట్రోల్ 2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్ విడుదల**

**- ఏ-జెడ్ లిస్ట్‌లో 'ఏ' ఫర్ ఆంధ్రా అంటూ ఏపీకి ప్రత్యేక గుర్తింపు**

**- ఇండియాస్ న్యూ టెక్ డార్లింగ్ ఏపీనే అన్న మంత్రి నారా లోకేశ్**

**- రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి ఇది నిదర్శనమని ట్వీట్**

**అమరావతి– సూర్య వాస్తవం, డిసెంబర్ 31**

ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర సాంకేతిక ప్రగతిపై హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ ఆర్థిక వార్తా సంస్థ మనీకంట్రోల్ విడుదల చేసిన '2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్‌'లో ఆంధ్రప్రదేశ్‌కు దక్కిన ప్రత్యేక గుర్తింపును ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. 2025 సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, మనీకంట్రోల్ సంస్థ ఈ ఏడాది దేశంలోని టెక్నాలజీ, స్టార్టప్ రంగాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై 'ఏ టు జడ్' పేరుతో ఒక ప్రత్యేక నివేదికను రూపొందించింది. ఇందులో ఇంగ్లీష్ అక్షరమాల ప్రకారం ఒక్కో అక్షరానికి ఒక్కో ట్రెండ్‌ను లేదా అంశాన్ని జోడించారు. ఈ జాబితా 'ఏ' అక్షరంతో మొదలవ్వగా.. దానికి 'ఏ ఫర్ ఆంధ్రా' అని నామకరణం చేయడం విశేషం. దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. "2025 ఏ టు జడ్ జాబితా ఆంధ్రా పేరుతో మొదలైంది. భారతదేశపు నూతన టెక్ డార్లింగ్‌గా ఆంధ్రా అవతరించింది. భవిష్యత్తును నడిపించే శక్తిగా రాష్ట్రం ఎదుగుతోంది" అని పేర్కొన్నారు.

రాష్ట్రంలో మారుతున్న టెక్నాలజీ ముఖచిత్రానికి, పెరుగుతున్న స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు ఇది నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. దేశీయ టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక శక్తిగా మారుతోందని, పెట్టుబడులకు, ఆవిష్కరణలకు రాష్ట్రం కేంద్ర బిందువుగా నిలుస్తోందని మనీకంట్రోల్ కథనం పేర్కొంది. ఈ గుర్తింపు పట్ల ఐటీ వర్గాల నుంచి కూడా సానుకూల స్పందన వస్తోంది.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 31 :** జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025వ సంవత్సరంలో ఎదురైన చేదు జ్ఞాపకాలను చెరిపివేసి 2026 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఉప్పొంగిన ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ కొత్త ఏడాదికి స్వాగతం పలకాలన్నారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోరుకున్నారు. నూతన సంవత్సరంలోనూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఐశ్వర్యం, సకల సంపదలు, సుఖ సంతోషాలు చేకూరాలన్నారు. జిల్లా ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

**ముఖ్య గమనిక :**

- నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1వ తేదీన అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంట వరకు మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం నిర్వహించబడుతుంది.
- జిల్లా కలెక్టర్ ను కలవడానికి వచ్చేవారు ఎలాంటి బొకేలు, డ్రై ఫ్రూట్స్, శాలువాలు, కేకులు తీసుకురాకూడదని తెలిపారు. ఏవైనా తీసుకురావాలి అనుకున్నవారు విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ తీసుకురావచ్చు. ఈ విషయాన్ని అందరు అధికారులు గమనించవలసిందిగా మనవి.

## రెడ్ బుక్ పై ఉన్న శ్రద్ధ మేనిఫెస్టో అమలుపై లేని కూటమి పాలన

**- బాకే హబీబుల్లా, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు**



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు బాకే హబీబుల్లా విమర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి నాయకుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కూటమి నాయకులకు ప్రతిరోజూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని విమర్శించనిదే నిద్ర పట్టడం లేదని, ప్రజా సమస్యలను గాలికొదిలేసి కేవలం రాజకీయ కక్ష సాధింపులకే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. ప్రజాగళం మేనిఫెస్టో కంటే ఎక్కువగా 'రెడ్ బుక్' అమలుపైనే ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తూ, అక్రమ కేసులు బనాయించడమే కూటమి నాయకుల దినచర్యగా మారిందని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మరియు మైనార్టీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదని హబీబుల్లా పేర్కొన్నారు. ముఖ్యంగా:

- నిరుద్యోగ భృతి చెల్లింపులో జాప్యం.
- 18 ఏళ్ల దాటిన మహిళలకు నెలకు రూ.1,500 ఇచ్చే పథకం అడ్రస్ లేకపోవడం.
- షాదీ తోఫా, పెళ్లి కానుక, పండుగ కానుకల నిలిపివేత.
- బీసీలకు రక్షణ చట్టంపై నిర్లక్ష్యం. లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన 'ఇస్లామిక్ బ్యాంకు' హామీ ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ గారు ప్రకటించిన "షణ్ముఖ వ్యూహం" అమలుపై ఇప్పటి వరకు ఎటువంటి చలనం లేకపోవడం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక పాలనను రాష్ట్ర ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని,త్వరలోనే కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని బాకే హబీబుల్లా తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం

**- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, పులివెందుల వైకాపా ఇన్‌ఛార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, ఛైర్మన్ వరప్రసాదులు**





**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 31 :** పులివెందుల శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణోత్సవం అత్యంత ఘనంగా వైభవంగా కమనీయంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం స్థానిక శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినంలో భాగంగా రెండవ భాగం రెండవ రోజు కూడా భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్తర ద్వారం ద్వారా శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు బొజ్జ మైసూరా రెడ్డి, తాళ్లపల్లె వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు ఈరోజు ఉదయం ఉత్తర ద్వారం ద్వారా శ్రీ రంగనాథ స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు . పులివెందుల పట్టణ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ తదితరులు కూడా ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఛైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కె.వి.రమణలు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.

**కనుల పండుగగా శ్రీ రంగానికి కళ్యాణం**

పులివెందుల శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. వైసిపి నాయకులు మిట్ట కరునా కర్ దంపతులు, చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఆరవేటి నారాయణ రెడ్డి దంపతులు పాల్గొనగా ఈ వివాహ వేడుకలను అర్చకులు ప్రవీణ్ స్వామి, కృష్ణరాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మేడం దినేష్ గుప్తా , ఛైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి ఈ ఒ. కెవిరమణ, మేడం దినేష్ కుమార్ తదితరుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అనంతరం స్వామివారి అన్న ప్రసాద



కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో చల్లా వంశీయులు నారాయణస్వామి, చల్లా చంద్రశేఖర్ నాయుడు, శ్రీ రంగనాథ ఆలయ ట్రస్ట్ సీఈవో అల్లం రంగనాయకులు రాయల్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ పిలగాని రామనాథ, ఉజ్వల్ రెడ్డి ఆలయ కార్య వర్గ సభ్యులు మాధవాచారి, దశరథ రామిరెడ్డి, బతన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## రాజకీయ వ్యూహాలు.... కుటుంబ బంధాలు !



మహారాష్ట్ర రాజకీయాల్లో ఊహించని మలుపు చోటుచేసుకుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా రాజకీయంగా దూరంగా ఉన్న అన్నదమ్ములు ఉద్ధవ్ థాకరే, రాజ్ థాకరే మళ్లీ ఒక్కటయ్యారు. ఈ కలయిక మహారాష్ట్ర రాజకీయాల్లోనే కాదు, దేశవ్యాప్తంగా కూడా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా 2026 ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో వీరిద్దరూ కలిసి పనిచేయాలని నిర్ణయించుకోవడం రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ముంబైలోని శివాజీ పార్క్ సమీపంలో ఉన్న శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ థాకరే స్మారక చిహ్నం వద్ద ఉద్ధవ్ థాకరే, రాజ్ థాకరే కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఒకే కారులో రాజ్ థాకరే ఇంటి నుంచి రావడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఇది కేవలం ఒక కుటుంబ సమావేశం మాత్రమే కాకుండా, రాబోయే రాజకీయ మార్పులకు సంకేతంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.విభేదాలు, వ్యక్తిగత అపార్థాల కారణంగా విడిపోయిన ఈ కుటుంబం మళ్లీ కలవడం మరాఠీ ఓటర్లలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ప్రత్యేకంగా ఏక్‌నాథ్ షిండే వర్గంతో తీవ్రంగా పోరాడుతున్న ఉద్ధవ్ థాకరేకు, తమ్ముడు రాజ్ థాకరే మద్దతు లభించడం ఒక పెద్ద ప్లస్ పాయింట్‌గా కనిపిస్తోంది. ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఉద్ధవ్ థాకరే రాజకీయ భవిష్యత్తుకు అత్యంత కీలకంగా మారాయి.

ఎందుకంటే ఈ ఎన్నికల్లో గెలుపు సాధిస్తేనే శివసేన అసలైన వారసుడు ఎవరు అన్న విషయం ప్రజల్లో స్పష్టతకు వస్తుంది.మరాఠీ మనుషుల హక్కుల కోసం, ముంబై ఆత్మగౌరవం కోసం తామంతా ఒక్కటయ్యామని ఈ ఇద్దరు నాయకులు ప్రకటించారు. కులమతాలకు అతీతంగా ముంబై ప్రజలందరినీ కలుపుకుని ముందుకు వెళ్తామని శివసేన నాయకులు పేర్కొన్నారు. విడిపోయి పోరాడితే అది ఇక్కడి అమరవీరులకు చేసే అవమానమని కూడా వారు స్పష్టం చేశారు.రాజ్ థాకరే తన ప్రసంగంలో ఐక్యతను బలంగా చాటారు. వ్యక్తిగత అపార్థాల కన్నా మహారాష్ట్ర గౌరవమే ముఖ్యమని అన్నారు. సీట్ల పంచకాలు కన్నా ముంబై ప్రయోజనాలే తమకు ప్రాధాన్యత అని, నాసిక్ వంటి ఇతర కార్పొరేషన్లలో కూడా ఈ పొత్తు కొనసాగుతుందని వెల్లడించారు. ఈ పొత్తు ద్వారా ముంబై పీఠాన్ని తప్పకుండా దక్కించుకుంటామని రాజ్ థాకరే ధీమా వ్యక్తం చేశారు.అయితే ఈ రాజకీయ పొత్తు ద్వారా నిజంగా లాభం ఎవరికీ? నష్టం ఎవరికీ? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో వినిపిస్తున్నాయి. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ కలయిక వల్ల లాభం నేరుగా ముంబై ప్రజలకు చేరుతుందా? లేక ఈ ఇద్దరు సోదరులకు, వారిని నమ్ముకున్న నాయకులకు మాత్రమే పరిమితమవుతుందా? అన్న సందేహాలు ఉన్నాయి.మరోవైపు, ఈ పొత్తు వల్ల షిండే వర్గానికి, అలాగే మహారాష్ట్రలోని ఇతర రాజకీయ పార్టీలకు ఇది పెద్ద సవాల్‌గా మారనుంది. మరాఠీ ఓటు బ్యాంక్ మళ్లీ ఒకే చోట చేరితే, రాబోయే ఎన్నికల్లో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.మొత్తంగా చూస్తే, థాకరే బ్రదర్స్ కలయిక కేవలం ఒక కుటుంబ పునర్మిళనం మాత్రమే కాదు. ఇది మహారాష్ట్ర రాజకీయాల్లో ఒక కీలక మలుపు. దీని ఫలితం ముంబై మున్సిపల్ ఎన్నికలతో పాటు, రాష్ట్ర రాజకీయాల దిశను కూడా నిర్ణయించనుంది. ఈ పొత్తు ద్వారా ఎవరు గెలుస్తారు, ఎవరు నష్టపోతారు అన్నది కాలమే తేల్చాలి. కానీ ఇప్పటికైతే, ఈ కలయిక మహారాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా కొనసాగుతోంది.2023లో ఎన్సీపీ చీలిక తర్వాత ఉప్పు-నిప్పులా విడిపోయిన బాబాయ్-అబ్బాయ్ (శరద్ పవార్, అజిత్ పవార్) మళ్లీ చేతులు కలిపారు. రాబోయే పింప్రి-చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం రెండు వర్గాలు కలిసి పోటీ చేస్తాయని ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అధికారికంగా ప్రకటించారు. “రాష్ట్ర అభివృద్ధి కోసం కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. గడియారం, ట్రంపెట్ గుర్తులు ఇప్పుడు ఏకమయ్యాయి. పవార్ కుటుంబం మళ్లీ ఒక్కటైంది” అని ఆయన పేర్కొనడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.పింప్రి-చించ్వాడ్ ప్రాంతం దశాబ్దాలుగా పవార్ కుటుంబానికి కంచుకోటగా ఉంది. 1999 నుంచి 2017 వరకు ఇక్కడ పవార్ల హవానే నడిచింది. అయితే 2017లో బీజేపీ ఈ కోటను కైవసం చేసుకుంది. అయితే ఇప్పుడు ఆ పాత వైభవాన్ని తిరిగి తెచ్చుకోవడమే లక్ష్యంగా ఇరు వర్గాలు పొత్తుకు సిద్ధం అయ్యాయి. కేవలం కుటుంబం కలవడమే కాకుండా.. ఓట్లు చీలిపోకుండా చూసి బీజేపీని దెబ్బకొట్టాలనేది వీరి మాస్టర్ ప్లాన్. సీట్ల సర్దుబాటుపై చర్చలు ఇప్పటికే ముగిశాయని.. త్వరలోనే తుది జాబితా విడుదల చేస్తామని అజిత్ పవార్ స్పష్టం చేశారు.ఈ పొత్తుపై మహాయుతి కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. బీజేపీ నేత నవనీత్ రాణా మాట్లాడుతూ.. “అజిత్ పవార్ ఎప్పుడూ శరద్ పవార్ మాట వింటారని మాకు తెలుసు. ఇప్పుడు వారు కలవడం సంతోషకరం. త్వరలోనే శరద్ పవార్ కూడా ఎన్డీయేలో చేరుతారని ఆశిస్తున్నాను” అని వ్యాఖ్యానించారు. అయితే ఏక్‌నాథ్ షిండే శివసేన వర్గం మాత్రం దీనిని తీవ్రంగా విమర్శించింది. మహారాష్ట్ర ప్రజలు కేవలం ‘ఇంటి పేరు’ చూసి ఓట్లు వేయరని.. అభివృద్ధి చేసే వారికే పట్టం కడతారని షైనా ఎన్‌సి వంటి నేతలు ఎద్దేవా చేశారు.ముంబై, పుణెతో పాటు పింప్రి-చించ్వాడ్ సహా మొత్తం 29 మున్సిపల్ కార్పొరేషన్లకు 2026 జనవరి 15వ తేదీన పోలింగ్ జరగనుంది. మరుసటి రోజు అంటే జనవరి 16వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు. నామినేషన్ల దాఖలుకు డిసెంబర్ 30 చివరి తేదీ కావడంతో.. పవార్ల పొత్తు ప్రకటన అభ్యర్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. పుణె రీజియన్‌లో పట్టు సాధించేందుకు ‘పవార్ పరివార్’ వేసిన ఈ ఎత్తుగడ ఏ మేరకు ఫలిస్తుందో చూడాలి.

# మూడేళ్ల ముందు నుంచే హడావిడి..

**కాకినాడ – సూర్య వాస్తవం**

సాధారణంగా ఎన్నికలు దగ్గరపడుతుండడంతో సీట్లు దక్కించుకునేందుకు నేతలు పోటీ పడుతుంటారు.. దానికోసం ప్రచార అస్త్రాలతోపాటు ప్రజలతో మమేక మవ్వడం, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం.. అధినేతలను, ముఖ్యనేతలను కలుసుకుని తన గుర్తింపును పదిలపరచుకోవడం వంటివి చూస్తుంటాం.. కానీ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో ప్రతిపక్షపార్టీ వైసీపీలో పరిస్థితి దీనికి భిన్నంగా మారింది.. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల కాలం ఉన్నా వైసీపీ నాయకులు వైసీపీ అసెంబ్లీ సీటు కోసం నానా హైరానా పడుతున్నారు.. బరిలో మేమున్నామంటే మేమున్నామంటూ నియోజక వర్గ సమన్వయకర్తతో సంబంధం లేకుండా ఎవరికి వారు తమ ఉనికిని చాటుకునేందుకు కాపాడుకునేందుకు వీర ప్రయత్నాలు చేస్తున్నారు.. 2012 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘోర పరాజయం తరువాత చాలా నియోజకవర్గాల్లో వైసీపీ నేతలు సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు.. ఇదే తీరు అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం నియోజకవర్గంలో కూడా కనిపించింది.. అయితే వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ మార్పు తరువాత అనూహ్య మైన మార్పు కనిపిస్తోంది.. అమలాపురం నియోజక వర్గంలో తిరుగులేని పాత్ర పోషించిన మాజీ మంత్రి విశ్వరూప్ నియోజకవర్గానికి దూరమవ్వడం.. ఆయన కుమారుడు శ్రీకాంత్ నాయకత్వాన్ని అంగీకరించని కొందరు పార్టీ నేతలు పక్కచూపులు చూడడం.. మొత్తం మీద నియోజకవర్గంలో వైసీపీ ఐక్యతా రాగం బీటలువారి రిజర్వుడు కేటగిరిలో ఉన్న కొందరు నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.. ఇటీవల ఉప్పలగుప్తంలో జరిగిన జగన్ జన్మదిన వేడుకలో ప్రోటోకాల్ పాటించలేదంటూ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ అసహనం వ్యక్తం చేస్తూ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయముందని, అధిష్టానం ఎవరికి సీటు ఇచ్చినా వారి గెలుపుకోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.. అంటే అమలాపురం వైసీపీలో సీటు కోసం హీటు పెరిగిందా అన్న సెటైర్లు వినిపిస్తున్నాయి.. అమలాపురం పార్లమెంటు స్థానం నుంచి తొలిసారిగా ఎంపీగా పోటీచేసి విజయం సాధించిన మాజీ ఎంపీ చింతా అనురాధ ఇటీవల కాలంలో తన స్పీడు



పెంచారు.. మొన్నటి ఎన్నికల్లో సీటు దక్కకపోవడంతో నియోజకవర్గానికి చాలా కాలం దూరమయ్యారు.. అయితే ఎన్నికల సమయంలో మాత్రం అడపా దడపా ప్రచారంలో పాల్గొన్న అనురాధ మొత్తం మీద సీఈసీ సభ్యురాలిగా పదవిని తెచ్చుకోగలిగారు. దీంతో అప్పటి నుంచి స్పీడు పెంచిన అనురాధ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు.. ఓ పక్క పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూనే ప్రత్యేకంగా తన వర్గంతో పరామర్శల నుంచి పలుకరింపుల వరకు ఒక్క రోజులో అనేక చోట్ల చుట్టేస్తు న్నారు.. అంతటితో ఆగక సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని హోరెత్తిస్తు న్నారు. ఎంపీ అనురాధ వెంట నడుస్తున్నవారిలో ఎక్కువ మంది గతంలో మాజీ మంత్రి విశ్వరూప్ అనుచర వర్గమే ఉండడం కనిపిస్తోంది.. ఉప్పలగుప్తంలో జరిగిన జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలో మాజీ మంత్రి విశ్వరూప్, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీకాంత్, ఎమ్మెల్సీలు ఫోటోలు లేకుండానే ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం అక్కడి వారు చింతా అనురాధా నాయకత్వాన్ని బలపరుస్తున్నట్టు చెప్పకనే చెప్పినట్లయ్యింది.. గుడ్ సీడ్ ఫౌండేషన్ ద్వారా విస్తృతంగా సేవాకార్యక్రమాలు నిర్వహించే వైసీపీ సీనియర్ నాయకుడు కుంచే రమణారావు ఇటీవల కాలంలో పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని తరచూ కలవడం, ఇటీవల జరిగిన జగన్ జన్మదిన వేడుక సందర్భంగా భారీ స్థాయిలో హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం ఎప్పటిలానే కనిపించినా ఈ ఏడాది అయితే మరింత జోరు పెంచినట్లు కనిపిస్తోంది.. అయితే గత కొన్ని నెలలుగా ఒకప్పుడు మాజీ మంత్రి విశ్వరూప్ అత్యంత సన్నిహితులుగా మెలిగిన వారిలో కొంత మంది రమణారావు వెంట కనిపిస్తున్నారు.. జగన్ అజెండాతో కొంత మంది పార్టీ యువత చేస్తున్న కార్యక్రమాలను ప్రోత్సహించడం, నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేయడంతోపాటు ఆ వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ తన ఉనికిని చాటుకు నేందుకు మరింత స్పీడు పెంచినట్లు కనిపిస్తోంది.. ఇదిలా ఉంటే మాజీ ఎంపీ అనురాధ, రమణారావు పలు కార్యక్రమాలకు కలిసి పాల్గొనడం ఆ కార్యక్రమాల్లో నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీకాంత్ కానీ, ఇతర ముఖ్యనేతలు కనిపించక పోవడంపై చర్చ సాగుతోంది.. నియోజక వర్గంలో మాజీ మంత్రి విశ్వరూప్ అనుచర వర్గంలో చాలా మంది పక్కచూపులు చూడడం ఇంతకాలం అసంతృప్తితోనే ఆయన వెంట నడిచారా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.. ఓటమి తరువాత అందులోనూ నియోజకవర్గ కోఆర్డినేటర్ బాధ్యతల మార్పు తరువాత వర్గీయులకు వంక దొరికిందా అన్న చర్చ జరుగుతోంది.. ఇటీవల ప్రకటించిన పార్టీ పదవుల్లో ఆశపడి భంగపడ్డ వారు, అధికారంలో ఉన్నప్పుడు తమకేమీ ఉపయోగ పడ లేదన్న అసంతృప్తి తోనే దూరమవుతున్నట్లు కొందరు చెబుతున్నట్లు తెలు స్తోంది.. అయితే ముఖ్య అనుచరగణంలో కొందరు మాత్రం విశ్వరూప్ వెంటే ఉండగా విశ్వరూప్ స్థానికంగా పెద్దగా ఉండకపోవడంతో వారు ఇటీవల కాలంలో సైలెంట్ అవుతున్నారు.. ఇక తప్పక నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీకాంత్ పిలుస్తున్నప్పుడు వెళ్లి హాజరవుతున్నట్లు తెలుస్తోంది.. రాబోయే ఎన్నికల పండుగ కోసం ఎదురు చూస్తున్న కొందరు వైసీపీ నాయకులు ముందే కూసిన కోయిల చందంగా ప్రచారార్భాటాలతో దూసుకుపోతుండగా మీరు కోనసీమకు మళ్లీ రావాలంటూ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబుకు కొందరు వైసీపీ నాయకులు స్వాగతం పలుకుతున్నారని తెలుస్తోంది.. సోషల్ మీడియా వేదికగా కూటమి నేతలపై విరుచుకు పడుతున్న బొజ్జా ఐశ్వర్యకు వైసీపీ బెర్త్ ఖాయం అంటూ మరికొందరు జోష్యం చెప్పడం నియోజక వర్గంలో కనిపిస్తోంది.. ఎన్నికలకు చాలా సమయం ఉన్నా మొత్తం మీద అమలాపురం వైసీపీలో మాత్రం సీట్ కోసం హీట్ కనిపిస్తోంది..

# తిరుపతిలో స్పోర్ట్స్ సిటీకి భూమి

**తిరుపతి – సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతి జిల్లా దామినేడులో స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి భూములు కేటాయించింది. దామినేడులో నేషనల్ స్టాండర్డ్ స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు కోసం గతంలో 28.37 ఎకరాల భూమిని ఏపీ టూరిజం అథారిటీకి . అయితే ఆ ప్రాజెక్టు దిశగా అడుగులు పడకపోవటంతో.. తాజాగా జరిగిన ఏపీ మంత్రిమండలి సమావేశంలో ఈ భూమిని స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం శాప్‌కు ఇవ్వాలని నిర్ణయించారు ఈ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం లభించటంతో దామినేడులో 28.37 ఎకరాల భూమిని ఉచితంగా శాప్‌కు బదిలీ చేయనున్నారు. మరోవైపు రాజధాని అమరావతిలో ఏపీ ప్రభుత్వం అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు రచిస్తున్న సంగతి తెలిసిందే. దీనితో పాటుగా ప్రతి నియోజకవర్గంలోనూ క్రికెట్ గ్రౌండ్లు ఉండేలా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా క్రికెట్ మైదానాలు, స్పోర్ట్స్ సిటీల నిర్మాణం ఆలోచన చేస్తోంది. ఈ క్రమంలోనే శాప్ ఆధ్వర్యంలో తిరుపతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మించాలని నిర్ణయించారు. ఈ స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం తిరుపతి రూరల్ మండలం దామినేడు ప్రాంతాన్ని ఎంపిక చేశారు. ఇక్కడ ఉన్న 28.37 ఎకరాలను టూరిజం అథారిటీ నుంచి శాప్‌కు ఉచితంగా బదిలీ చేస్తూ ఇటీవలే



రెవెన్యూశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రతిపాదనలకు తాజాగా జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో ఆమోదం లభించింది. మరోవైపు దామినేడులో ఎకరా భూమి విలువ సుమారుగా రెండున్నర కోట్ల వరకూ ఉన్నట్లు సమాచారం. దీంతో 28 ఎకరాల భూమిని ఉచితంగా కేటాయిస్తూ ఉండటంతో.. అధికారులు పలు జాగ్రత్తలు తీసు కుంటున్నారు. కేటాయించిన భూమిని అవసరాలకు మాత్రమే వినియోగించాలని.. రెవెన్యూ శాఖ అనుమతి లేకుండా ఈ భూమిలో ఎలాంటి కేటాయింపులు, బదిలీలు చేయొద్దని సూచించినట్లు సమాచారంమరోవైపు దామినేడు వద్ద ఉన్న భూమిని శాప్‌కు కేటాయించాలంటూ శాప్ చైర్మన్ రవి నాయుడు గతంలో సీఎం చంద్రబాబును కలిసి కోరారు. తిరుపతిలో క్రీడల్ని ప్రోత్సహించేందుకు, స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం భూమిని కేటాయించా లని విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తికి సీఎం చంద్రబాబు అప్పట్లో సానుకూలంగా స్పందించారు.

తాజాగా భూమిని కూడా కేటాయించడంతో తిరుపతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం వేగం పుంజుకునే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు తిరుపతిలోని గొల్లవానిగుంటలో కూడా ఓ క్రికెట్ స్టేడియం సిద్ధమైంది. రూ.3 కోట్లు ఖర్చు చేసి గొల్లవానిగుంటలో క్రికెట్ స్టేడియం నిర్మాణం చేపట్టారు. ఈ పనులు చివరి దశకు చేరుకోగా.. సంక్రాంతి నాటికి పూర్తి చేసి సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ స్టేడియంలో.. 75 చదరపు గజాల విస్తీర్ణంలో 5 వికెట్ టర్ఫ్‌లు ఏర్పాటు చేశారు. నాలుగు నెట్‌లు, గ్యాలరీలు, వీఐపీలకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేశారు.

# 152 కేసులు...223 మంది ఉద్యోగులు

**హైదరాబాద్ – సూర్య వాస్తవం**

తెలంగాణలో అవినీతిపై ఉక్కుపాదం మోపుతున్న ఏసీబీ (యాంటీ కరప్షన్ బ్యూరో) ఈ ఏడాది సరికొత్త రికార్డులు నమోదు చేసింది. కరప్షన్ కేసుల నమోదులో గత ఏడాదితో పోలిస్తే భారీగా పెరుగుదల కనిపించింది. అవినీతి అధికారులను వెంటాడుతూ ఏసీబీ చర్యలు చెప్పటినీది . ఈ ఏడాది ఇప్పటివరకు తెలంగాణ ఏసీబీ 220కు పైగా కేసులను నమోదు చేసింది. ఈ కేసుల్లో 150 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులను అరెస్ట్ చేయడం విశేషం. ముఖ్యంగా అధిక శాతం కేసులు ట్రాప్ కేసులే కావడం గమనార్హం. లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన అధికారుల సంఖ్య ఈ ఏడాది మరింత పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏసీబీ నమోదు చేసిన కేసుల సంఖ్య దాదాపు 100 వరకు ఎక్కువగా ఉంది. గత సంవత్సరం మొత్తం 152 కేసులు నమోదు కాగా, వాటిలో 223 మంది ఉద్యోగులను అరెస్ట్ చేశారు. అయితే ఈ ఏడాది కేసుల సంఖ్య మాత్రమే కాకుండా, దాడుల తీవ్రత కూడా పెరిగినట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి.అత్యధికంగా ఇరిగేషన్, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులు ఏసీబీ వలలో చిక్కడం విశేషం. కీలక శాఖల్లో పనిచేస్తున్న అధికారులు లంచాలకు అలవాటు పడటంపై ఏసీబీ ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని ఏసీబీ స్పష్టమైన సంకేతాలు ఇచ్చింది.మరోవైపు ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల నమోదులో కూడా ఈ ఏడాది పెరుగుదల కనిపించింది. అవినీతితో అక్రమంగా ఆస్తులు కూడబెట్టిన అధికారులపై ఏసీబీ దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే 17 మంది అవినీతి అధికారుల భరతం పట్టినట్టు ఏసీబీ వెల్లడించింది. మొత్తంగా చూస్తే, తెలంగాణలో అవినీతిపై ఏసీబీ చేపడుతున్న చర్యలు మరింత కఠినంగా మారాయి. భవిష్యత్తులో కూడా అవినీతిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఏసీబీ ముందుకెళ్తున్నట్టు స్పష్టమవుతోంది.

## మణికంఠునికి విశేష పూజలు



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** పులివెందుల పార్నపల్లి రోడ్డు కోటి సమాధి వద్ద కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు సాయి మధు గురుస్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనా మార్చన బిల్వ అర్చన, అష్టోత్ర శతనామావళి తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రాన విశేష పూజలు, కార్తీక మాసం, 365 రోజులలోను ప్రతి నిత్యము ప్రతి బుధవారం రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగు తోందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** ప్రజల ఆశయాలకు ప్రతిబింబంగా, అభివృద్ధి – సంక్షేమం – సుపరిపాలన లక్ష్యంగా కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతున్న 2026 నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి సంతోషం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని హృదయ పూర్వకంగా ఆకాంక్షిస్తున్నామని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తెలిపారు. ప్రజలతో నిత్యం కలిసి,ప్రజల కోసమే పని చేసే నాయకుడిగా, మీ అందరిఆశీర్వాదాలు, సహకారం తోశాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మరింత ప్రజాసేవచేయాలని, సంకల్పిస్తున్నాము. ఈ సందర్భంగా జనవరి 1వ తేదీన పులివెందులలోని వారి నివాసం వద్ద మీ అందరితో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయనున్నారు. మన నాయకులు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి. ప్రజలందరికీ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నాణ్యమైన విద్యతో పాటు విలువలతో కూడిన విద్యనందించాలి

**- శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**





**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** అనంతపురం జిల్లా, గార్లదిన్నె మండలం, లోలూరు క్రాస్‌లోని హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను యాజమాన్య ఆహ్వానం మేరకు బుధవారం శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న బోధనా విధానాలు, మౌలిక వసతులు, సిబ్బంది సేవలను ప్రశంసించారు. నాణ్యమైన విద్యతో పాటు విలువలతో కూడిన విద్య అందించాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ జనరల్ మేనేజర్ రామసుబ్బారెడ్డి రెడ్డి , సీఈఓ ప్రతాప్ రెడ్డి, ఏజీఎం శంకర్ నారాయణ, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప

**- నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** చంద్రబాబు పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప అయిందని, కేవలం 18 నెలల స్వల్ప కాలంలో 2 లక్షల 93 వేల కోట్ల రూపాయలు అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ చేసిందని తులసి రెడ్డి ధ్వజమెత్తారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత తక్కువ సమయంలో ఇంత ఎక్కువ అప్పు చేయలేదన్నారు.కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్న సామెతను చంద్రబాబు ప్రభుత్వం గుర్తు చేస్తుందన్నారు.గత వైకాపా ప్రభుత్వం శక్తికి మించి అప్పులు చేసిందని విమర్శించిన కూటమి నాయకులు వారి పాలనలో అంతకుమించి అప్పులు చేయడం శోచనియం. అప్పుల విషయంలో కూటమి ప్రభుత్వానికి ఆస్కార్ అవార్డు ఇవ్వచ్చని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఎఫ్ఆర్ బిఎం చట్టానికి మించి చంద్రబాబు ప్రభుత్వం అప్పులు చేస్తూ ఉంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఏమి చేస్తోందని తులసి రెడ్డి ప్రశ్నించారు.

## రీ సర్వే పాస్ పుస్తకాల పంపిణీ



**తొండూరు –సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** తొండూరు మండలంలోని సైదాపురం, జాలపర్తి సంబంధించిన పాస్ పుస్తకాలు జనవరి 02 నుంచి రీ సర్వే పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ బి.రామచంద్రుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి రెండో, మూడో తేదిలు రెండు రోజులపాటు సైదాపురం గ్రామంలో ప్రాథమిక స్కూల్లో గ్రామసభ నిర్వహించి రీ సర్వే జరిగిన 554 ఈపాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# సలహాదారులా! లేక స్వాహా దారులా!

**- నర్రెడ్డి తులసి రెడ్డి సూటి ప్రశ్న**

**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:**

పన్నుల రూపంలో ప్రజల వద్ద నుండి ముక్కు పిండి వసూలు చేసిన డబ్బును సలహాదారుల పేరుతో ప్రభుత్వం పప్పులు, బెల్లంలా పంచి పెట్టడం ఏ మాత్రం భావ్యం కాదని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సలహాదారుల పేరుతో కొన్ని పదుల మందిని నియమించి ప్రభుత్వ సొమ్మును దుబారా చేస్తోందని మండిపడ్డారు.

ప్రభుత్వం నియమించిన సలహాదారులు ఆయా రంగాలలో నిష్ణాతులే కావచ్చు. వారిని గౌరవంగా ఆహ్వానించి, సత్కరించి వారి సలహాలను లిఖిత రూపంలో గానీ మౌఖికంగా గాని తీసుకోవచ్చు అంతే తప్ప సలహాదారుల పేరుతో జీవోలు ఇచ్చి,కార్యాలయాలు ఏర్పాటు చేసి,సిబ్బందిని ఏర్పాటు చేసి, క్యాబినెట్ ర్యాంకు ఇచ్చి ఒక్కొక్క సలహాదారుని మీద నెలకు నాలుగు లక్షల 50 వేల సొమ్మును ఖర్చు చేయడం భావ్యమా అని తులసి రెడ్డి ప్రశ్నించారు. ఉచితంగా సలహాలు ఇచ్చే వారిని సలహాదారులు అంటారు, అంతేతప్ప డబ్బు తీసుకొని సలహాలు ఇచ్చే వారిని స్వాహా దారులు లేదా వ్యాపారస్తులు అంటారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పునరాలోచించి భవిష్యత్తులో సలహాదారులను నియమించవద్దని,ఇప్పటికే నియమించబడిన సలహాదారులను తొలగించాలని, సలహాదారులు కూడా స్వచ్ఛందంగా ఆ పదవుల నుండి తప్పుకొని ప్రభుత్వానికి ఉచితంగా సలహాలు ఇవ్వాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.



**బుడ్డా వెంగల్ రెడ్డి**

డిసెంబర్ 31 స్వర్గీయ బుడ్డా వెంగల్ రెడ్డి వర్ధంతి రోజు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే కాదు, భారతదేశ చరిత్రలో, ప్రపంచ చరిత్రలోనే చెప్పుకోదగ్గ మహాదాత ఉయ్యాలవాడ బుడ్డా వెంగల్ రెడ్డి అని తులసి రెడ్డి ప్రస్తుతించారు. 1866లో భయంకరమైన కరువు సంభవించినప్పుడు బుడ్డా వెంగల్ రెడ్డి తాను పండించిన ధాన్యంతో అంబలి చేసి వేలాదిమందికి కొన్ని రోజులపాటు అంబలి పోసి వారి ఆకలి తీర్చడమే కాకుండా వారి ప్రాణాలను కాపాడిన అన్నదాత, ప్రాణదాత అన్నారు.ఆంగ్లేయ ప్రభుత్వమే ఆయన దాతృత్వానికి మెచ్చి విక్టోరియా మహారాణి బంగారు పథకాన్ని ఆయనకు ఇవ్వడం జరిగింది.బుడ్డా వెంగలరెడ్డి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చవలసిన అవసరం ఎంతైనా ఉంది. బుడ్డా వెంగల్ రెడ్డి జయంతిని, వర్ధంతిలను ప్రభుత్వం అధికార పూర్వకంగా నిర్వహించాలి. బుడ్డా వెంగలరెడ్డి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం, అనుసరణీయం,మార్గదర్శకం. రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ శాసనసభ్యులు గుంటి వెంకటేశ్వర ప్రసాద్ అనారోగ్యంతో స్వర్గస్తులు కావడం బాధాకరం. ఆయన పవిత్ర ఆత్మకు పరమేశ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలి. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తులసిరెడ్డి తెలియజేశారు.

**గుంటి ప్రసాద్‌కు శ్రద్ధాంజలి**

రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ శాసనసభ్యులు గుంటి వెంకటేశ్వర ప్రసాద్ అనారోగ్యంతో స్వర్గస్తులు కావడం బాధాకరం.ఆయన పవిత్ర ఆత్మకు పరమేశ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలి. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తులసిరెడ్డి తెలియజేశారు.

**చంద్రబాబు పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప**

చంద్రబాబు పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప అయిందని, కేవలం 18 నెలల స్వల్పకాలంలో 2 లక్షల 93 వేల కోట్ల రూపాయలు అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ చేసిందని తులసి రెడ్డి ధ్వజమెత్తారు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత తక్కువ సమయంలో ఇంత ఎక్కువ అప్పు చేయలేదన్నారు. కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్న సామెతను చంద్రబాబు ప్రభుత్వం గుర్తు చేస్తుందన్నారు.గత వైకాపా ప్రభుత్వం శక్తికి మించి అప్పులు చేసిందని విమర్శించిన కూటమి నాయకులు వారి పాలనలో అంతకుమించి అప్పులు చేయడం శోచనియం. అప్పుల విషయంలో కూటమి ప్రభుత్వానికి ఆస్కార్ అవార్డు ఇవ్వచ్చని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు.ఎఫ్ ఆర్ బిఎం చట్టానికి మించి చంద్రబాబు ప్రభుత్వం అప్పులు చేస్తూ ఉంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఏమి చేస్తోందని తులసి రెడ్డి ప్రశ్నించారు.

# పోలీసుల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**- 2026 నూతన సంవత్సర వేడుకలను సురక్షితంగా, శాంతియుతంగా నిర్వహించుకోవాలి**

**గాండ్లపెంట – సూర్య వాస్తవం, డిసెంబర్ 31 :** 2026 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతను దృష్టిలో ఉంచుకోవాలని గాండ్లపెంట మండల పరిధిలో పోలీస్‌శాఖ తరపున ప్రత్యేక భద్రతా, ట్రాఫిక్ చర్యలు చేపడుతున్నట్లు గాండ్లపెంట పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుమతి తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకల సమయంలో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, అటువంటి ఘటనలను పూర్తిగా నివారించేందుకు డ్రంక్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**డ్రంక్ అండ్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు**

మద్యం సేవించి వాహనం నడిపితే మోటార్ వాహనాల చట్టం–1988లోని సెక్షన్ 185 కింద కేసులు నమోదు చేయబడతాయి.

**మొదటి నేరానికి:** రూ.10,000 జరిమానా లేదా ఆరు నెలల వరకు జైలు శిక్ష

**పునరావృత నేరాలకు:** రూ.15,000 జరిమానా లేదా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష

అలాగే డ్రైవింగ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేయడం లేదా రద్దు చేయడం జరుగుతుంది.

ప్రత్యేక చెక్‌పోస్టులు నూతన సంవత్సర వేడుకల




సమయంలో గాండ్లపెంట మండలం వ్యాప్తంగా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిరంతరంగా నిర్వహించబడతాయి.

**ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనలపై చర్యలు**

ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, వీలింగ్, స్టంట్లు చేయడం, అధిక శబ్దం చేసే సైలెన్సర్లు వినియోగించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడితే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**మీ భద్రతే – మా లక్ష్యం**

మైనర్లు వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు, తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**తప్పనిసరి భద్రతా నిబంధనలు**

హెల్మెట్, సీటుబెల్ట్ ధరించడం తప్పనిసరి.స్పీడ్ లిమిట్ మించినా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని తెలిపారు.

**నూతన సంవత్సర వేడుకల పేరుతో**

- టపాకులు కాల్చడం
- డీజేలు ఏర్పాటు చేసి అధిక శబ్ద కాలుష్యం చేయడం
- మద్యం సేవించి గొడవలకు దిగడం
- రోడ్లపై కేకులు కట్ చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం
- సైలెన్సర్లు తొలగించి అధిక శబ్దంతో వాహనాలు నడపడం
- త్రిబుల్ రైడింగ్ చేయడం

వంటి ప్రజలకు అసౌకర్యం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**సోషల్ మీడియాపై నిఘా**

ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వీడియోలు, రీల్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసినా కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. ప్రజలకు విజ్ఞప్తి గాండ్లపెంట మండలం ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను బాధ్యతాయుతంగా, శాంతియు తంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఎస్ఐ సుమతి విజ్ఞప్తి చేశారు.



## శ్రీ చైతన్య హైస్కూల్‌లో నూతన సంవత్సరం ముందస్తు వేడుకలు



**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** వేంపల్లి శ్రీ చైతన్య హై స్కూల్‌లో నూతన సంవత్సరం ముందస్తు వేడుకలు ఆనందో త్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నూతన సంవత్సర పాటలకు అందమైన నృత్యాలతో నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు.ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డారు. నూతన సంవత్సరం సందర్భంగా అనవసరమైన ప్రమా దాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా బైక్ రైడింగ్, ఫైర్ క్రాకర్స్, రాత్రి వేళ బయట తిరగడం వంటి విషయాల్లో అత్యంత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తల్లి దండ్రుల మాట వినాలని, సురక్షితంగా, క్రమశిక్షణతో కొత్త సంవత్సరాన్ని జరుపుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు. అలాగే, కొత్త సంవత్సరం విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పులు తీసుకు రావాలని, చదువు, క్రమశిక్షణ, మంచి అలవాట్లతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం పాల్గొన్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు విద్యార్థులకు నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలియచేస్తూ..ఈ కార్యక్రమం విద్యార్థులకు, సురక్షిత నూతన సంవత్సర వేడుకలపై అవగాహన కల్పిస్తూ సందేశాన్ని ఇచ్చిందని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

## నూతన సంవత్సరానికి ముందే పేదలకు భరోసా

**- ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ**





**నాయుడుపేట– సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** నూతన సంవత్సరానికి ముందే వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఆర్థిక భరోసా కల్పించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను ముందస్తుగా పంపిణీ చేయడం విశేషంగా నిలిచింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ సూచనల మేరకు నాయుడుపేట మండలం భీమవరం గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, మండల ఏ యం సి డైరెక్టర్, భీమవరం గ్రామ ఉపసర్పంచ్ గోను బాబు పాల్గొని పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను లబ్ధిదారులు సంతోషంగా ప్రారంభించా లన్న ఉద్దేశంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ప్రజల పట్ల ఉన్న బాధ్యతకు నిదర్శనమన్నారు. ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ పథకం ద్వారా అర్హుల జీవితాల్లో స్థిరత్వం, భరోసా పెరుగుతోందని గోను బాబు పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలులో వేగం, పారదర్శకతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హద్దు మీరితే తాట తీస్తాం

**- అనంతపురం ఎస్పీ జగదీష్**



**అనంతపురం - సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** ఆంగ్ల నూతన సంవత్సరం- 2026 వేడుకలు తగిన జాగ్రత్తలు తీసుకుని సంతోషంగా నిర్వహించుకోవాలని అనంత పురం ఎస్పీ జగదీష్ పిలుపునిచ్చారు. డిసెంబర్ 31 రాత్రి ఎవరైనా తాగి హద్దు మీరి ప్రవర్తిస్తే తాట తీస్తామని హెచ్చరించారు.పోలీసులు తెలియజేసే సూచనలు, నిబంధనలు పాటించి సహకరించాలి. నూతన సంవత్సర వేడుకలలో శృతి మించితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక జారీ చేశారు. అనంతపురంతో పాటు మిగితా మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాలలో ప్రత్యేక నిఘా... జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.డ్రంకన్ డ్రైవ్ పై జిల్లా అంతటా స్పెషల్ డ్రైవ్ ప్రత్యేక పోలీసు బృందాలు మోహరింపు... డ్రోన్ల ద్వారా ప్రత్యేక నిఘా... సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ నిర్వహించనున్నారు.

అకతాయిపోకిరి చేష్టలు, ఇతరులను ఇబ్బంది పెట్టే ప్రవర్తనలకు తగిన చర్యలుంటాయి.నూతన సం.లో అడుగుపెట్టే వేళ విన్యాసాల పేరుతో ప్రమాదాలు జరిగి తల్లిదండ్రులకు విషాదం మిగల్చవద్దని సూచన చేశారు.ఆంగ్ల నూతన సంవత్సరం- 2026 వేడుకలను నిర్వహించుకునే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా... పిల్లలు, పెద్దలు అందరూ తమ ఇళ్లలోనే ఉత్సవ వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ జారీ చేసే సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అనంతపురం నగరంతో పాటు అన్ని మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరఫున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని ఎస్పీ తెలిపారు.డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్, బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రోన్లు పై చేసి అల్లర్లు, న్యూసెన్స్ చేసే మరియు ఏవైనా వీధిలైట్లు పగులగొట్టడం, ఈవ్ టీజ్ చేయడం లాంటి ఘటనలను నియంత్రించేందుకు నిఘా వేస్తామన్నారు.

**పోలీసుల సూచనలు, నిబంధనలు :**

నూతన సంవత్సర వేడుకల కార్యక్రమాలు రాత్రి 01:00 గంటలోపు ముగించాలి. అనంతరం కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామనీ మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికే మూసివేయాలన్నరు. రహదారులను బ్లాక్ చేసి వేడుకలు నిర్వహించవద్దన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామాని.

ఇతరులకు ఇబ్బందులు కలిగించే చర్యలకు పాల్పడవద్దని టపాసులు, డీజే లు నిషేధమన్నారు.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని బహిరంగ ప్రదేశాల్లో లేదా ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు.ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ తొలగించి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం సృష్టిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు. తల్లిదండ్రులు అప్రమత్తం కావాలి. పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలి. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు.

**జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**
**- జిల్లా ఎస్పీ**

ఆంగ్ల నూతన సంవత్సరం - 2026 వేడుకలను జిల్లా ప్రజలు ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ పి. జగదీష్ విజ్ఞప్తి చేశారు.

# నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికీ శుభాలు కలగాలి

**- ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు**
**- పులివెందుల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు విజయ**



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా పులివెందుల ప్రజలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు పాత్రికే యులకు శ్రేయోభిలాషులకు తోటి కాంగ్రెస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు విజయ ముందస్తు, 2026 నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజలందరికీ సకల శుభములను కలుగ జేయాలని ఆకాంక్షిస్తూ, జనవరి 1వ తేదీ కొత్త ఏడాది, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉం డాలని, చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురు కాకుండా విజయ వంతం కావాలని,గత 2025 సంవత్సరం కలిగించిన బాధలు, కష్టాలు, నష్టాలు అన్నిటినీ ఈకొత్త సంవత్సరంలో అధిగమించి. మీ ఇంటిల్లిపాది సుఖసంతోషాలను, ఐశ్వర్యా లను, విజయాలను అందుకోవాలని, హృదయపూర్వకంగా కోరుకుంటూ ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# పదవతరగతి విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్ వితరణ



**తొండూరు- సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** రేనాటి చంద్రుడు, అపర దానకర్ణుడు అయిన కర్నూలుకు చెందిన కీర్తిశేషులు బుడ్డా వెంగల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా దీన బంధు వికలాంగుల సేవా సమితి అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ రైటింగ్ ప్యాడ్స్ వితరణగా అందజేశాడు వీటితోపాటు వచ్చే పదవ తరగతి ఫలితాలలో మొదటి ద్వితీయ తృతీయ స్తానాల్లో నిలిచేవారికి పదివేల రూపాయల నగదు బహుమతి ప్రకటించాడు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ పాల్గొని దాతలు అందించిన సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించాడు. ప్రధా నోపాధ్యాయులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు జనార్దన్ రెడ్డి వంటి దాతలు చేసిన దాతృత్వం వెలకట్టలేనిదని ఇంకా ఇలాంటి దాతలు ముందుకు వచ్చి పాఠ శాలకు సహాయం చేసి పాఠశాల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సామాజిక పింఛన్ల పంపిణీ..



**తొండూరు - సూర్య వాస్తవం, డిసెంబర్ 31 :** ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీని బుధవారం ఉదయం ఏడు గంటల నుంచే ప్రారంభించారు. మండల పరిధిలోని గోటూరు గ్రామానికి చెందిన డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ అన్నారెడ్డి వెంకటలక్ష్మీ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. రేపు నూతన సంవత్సరం సెలవుదినం కావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును సచివాలయం సిబ్బంది పంపిణీ చేశార్ను డిసెంబర్ నెలలో రెండు సార్లు ఫింఛన్లు పంపిణీ చేయ డం ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కించుకున్నారని ఆయన కొనియాడారు.

# దివ్యాంగులకు దుప్పట్ల వితరణ

**- దాతల సహృదయత - దివ్యాంగులకు చేయూత**
**- వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి**



**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** పులివెందుల పట్టణం క్రిస్టియన్ లైన్‌కి చెందిన దివ్యాంగుడు చిట్వేలి ప్రసాద్, తనకుమారుడు సురేష్ 31వ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని, స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో దివ్యాంగుల మధ్య సురేష్ జన్మదిన కేక్ కట్ చేసి, చిన్నారులకు అందించారు. అనంతరం వారి కుటుంబసభ్యుల చేతుల మీదుగా 30మంది దివ్యాంగులకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. తదనంతరం వికలాంగులకు అన్నదానం నిర్వ హించారు. తాను వికలాంగుడయినప్పటికీ తోటి దివ్యాంగులకు, తన కుమారుని జన్మదిన సందర్భంగా తనవంతు బాధ్యతగా చలికాలంలో ఉపయోగపడే దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించి చేయూతనందించిన ప్రసాద్ సేవాస్ఫూర్తిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, మెడికల్ కాలేజీ ఉద్యోగి చిట్వేలి సురేష్, ఆయన సతీమణి స్మైలీ, వారి కుటుంబ సభ్యులు చిట్వేలి ప్రసాద్, ఆశీర్వాదమ్మ, సుందర్, ప్రతాప్, మహి, చరణ్, ప్రవళిక, రేష్మా, ప్రణయ్, పవన్, జోషి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

**- ఎమ్మెల్యే గౌరీ చరిత రెడ్డి, వై.నాగేశ్వరరావు యాదవ్, డీసీఎంఎస్ చైర్మన్**




**కర్నూల్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశానుసారం పాణ్యం టిడిపి ఎమ్మెల్యే చరిత రెడ్డితో కలిసి డిసిఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు, గౌరు జనార్దన్ రెడ్డి కల్లూరు లో 78,79 సచివాలయ సిబ్బంది, 31 వార్డ్ టీడీపీ నాయకులు శ్రీమతి శైలజ యాదవ్, శ్రీనివాసరెడ్డి, ఏసు మల్లికార్జున ఆదాం శ్రీనివాసులు చిరంజీవి పుల్లయ్య గౌడ్ నాగ మద్దిలేటి మిన్నెల రామకృష్ణ జయపాల్ చెన్నయ్య రాజు, ఇతర టిడిపి నాయకులు పాల్గొని పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కల్లూరు 78,79 సచివాలయం పరిధిలో 10 మందికి కొత్త పింఛన్లు మంజూరు కావడం జరిగింది. 30 సంవత్సరాల లో మొట్టమొదటిసారిగా ఒక్కరోజులో నే రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి 2730 కోట్ల పింఛన్ల మొత్తాన్ని అవ్వ తాతలకు పంపిణీ చేసి, వారిచేత శభాష్ అనిపించుకున్న ఘనత ఒక్క చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందని ఈ సందర్భంగాతెలియజేశారు. రాఘవేంద్ర నగర్ లో 10 మందికి కొత్త పింఛన్లు అందించడం ఒక్క చంద్రబాబు నాయుడు కే సాధ్యమని చంద్రబాబు నాయుడు కి, టిడిపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 200 పెన్షన్ నుండి 2000లకు 2000 నుంచి 4 వేలకు పెన్షన్లు మంజూరు చేసి అవ్వ తాతలకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు నేనున్నానంటూ భరోసా ఇచ్చి అందరితో శభాష్ అనిపించుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలియజేశారు.

# మట్టి ఆరోగ్యంగా ఉన్నప్పుడే పంటలలో మంచి దిగుబడి




**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** నేలలో మట్టి ఆరోగ్యంగా ఉన్నప్పుడే పంటలు మంచి దిగుబడి ఇస్తాయని ఎల్‌టిఎల్ ల్యాబ్ వ్యవసాయ అధికారి ఆచారి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో మట్టి నమూనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 8,9,10, తరగతి విద్యార్థులకు మట్టిలోని సాంద్రత పంట మార్పులు వివరాలు గురించి వివరించారు. మట్టి అనేది మన ఆహార భద్రతకు మూలాధారమని మట్టి ఆరోగ్యంగా ఉన్నప్పుడే పంటలు మంచి దిగుబడి వస్తాయి అన్నారు. మట్టిలో ఉన్న ముఖ్య పోషకాలు నత్రజని భాస్వరం పటాస్ సూక్ష్మ పోషకాలు ఉంటే పంట కూడా మంచి దిగుబడిని ఇస్తుందన్నారు. మట్టి పరీక్ష సాయిల్ పేస్టు ద్వారా ఉన్న పోషకాలను గుర్తించవచ్చు అన్నారు. ఆమ్లత తెలుసుకొని అవసరమైన ఎరువులు ఉపయోగించు కోవచ్చునన్నారు. దీని వల్ల ఎరువులు వృధా కాకుండా పంట దిగుబడి పెరుగుతుందన్నారు. దీంతో రైతులకు ఖర్చు కూడా తగ్గుతుందన్నారు. కాబట్టి రైతులు వేసవిలోనే భూసారాన్ని దీర్ఘ కాలంగా మట్టి నమూనాలు సేకరించి పొలాలు సాగు చేయాల న్నారు. మట్టి నమూనా నివేదిక ఆధా రంగా ఎరువులు ఉపయో గించవచ్చున్నారు. భవిష్యత్తులో మట్టి సంరక్షణకు దోహ దపడేలా బాధ్యతాయుత పౌరులుగా మారాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్ మండల వ్యవ సాయ అధికారి రాజకుమారి ఎస్-ఎల్‌టిల్యాబ్ ఏఈవో చాంద్ బాషా అంజనమ్మ కిరణ్ కుమారి విద్యార్థులు పాల్గొన్నారు.




# స్వయం సహాయక సంఘాలకు రూ.10.54 కోట్ల రుణాలు మంజూరు

**- ఏపీజీబీ శాఖలో రుణాల పంపిణీ**
**- మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు**




**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు (ఏపీజీబీ) వేంపల్లి శాఖలో శుక్రవారం స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ.10 కోట్ల 54 లక్షల రుణాలను మంజూరు చేశారు. దాదాపు 56 స్వయం సహాయక సంఘాలకు ఈ రుణాలను పంపిణీ చేసినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు.గ్రామీణ మహిళల ఆర్థిక బలపాటుకు ఈ రుణాలు ఎంతగానో దోహదపడనున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ...స్వయం సహాయక సంఘాలు గ్రామీణ అభివృద్ధికి కీలకంగా మారాయని అన్నారు. ప్రభుత్వం బ్యాంకుల సమన్వయంతో మహిళలు స్వయం ఉపాధి సాధిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారని ఆమె తెలిపారు.ఏపీజీబీ రీజినల్ మేనేజర్ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ...సంఘాలు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆదాయ వృద్ధి సాధించాలని సూచించారు.శాఖ మేనేజర్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. ఖాతాదారులకు మెరుగైన సులభమైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు వేంపల్లి శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వరులు,స్వయం సహాయక సంఘాల ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది మరియు డీఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాల పునర్ విభజనలో

# వైసీపీ దుష్ప్రచారాన్ని ప్రజలు విశ్వసించరు

### - రాయదుర్గంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం – సూర్యవాస్తవం, డిసెంబర్ 31 :** జగన్మోహన్ రెడ్డి అనాలోచితంగా, స్వార్థ పూరితంగా చేసిన జిల్లాల ఏర్పాటును ప్రజా ప్రయోజనాలు, ప్రజల ఆకాంక్షల ప్రాతిపాదికగా కూటమి ప్రభుత్వం పునర్విభజన చేసిందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. దీన్ని కూడా వైసిపి రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడానికి కుట్రలు కుతంత్రాలు చేస్తోందని రాయదుర్గం ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన విమర్శించారు. వైసీపీకి రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమైతే, చంద్రబాబు నాయుడు లేదా కూటమి ప్రభుత్వానికి ప్రజలు ప్రజా ప్రయోజనాలే ప్రాధాన్యమ న్నారు. ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు విలువనిస్తూ, వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని జిల్లాల పునర్ విభజన పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే అన్నమయ్య జిల్లా పైన వైకాపా నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు. అన్నమయ్య పేరును ఎక్కడ తొలగించలేదని, కేవలం జిల్లా కేంద్రాన్ని మదనపల్లెకు మార్చడం జరిగిందన్నారు. రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాల వారి ఆకాంక్ష మేరకు ఆ ప్రాంతాలను వేరే జిల్లాల్లో కలపడం జరిగిందన్నారు. రాయచోటి జిల్లా కేంద్రం కాకపోయినా భవిష్యత్తులో దాని అభివృద్ధికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటానని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాయచోటి ప్రజలకు ఎక్కడ అన్యాయం జరగదని కూటమి ప్రభుత్వం వాళ్లకు భరోసా ఇచ్చిందన్నారు. మదనపల్లి జిల్లా కేంద్రం కావడం వల్ల వేరే వాళ్ళకు ఎలాంటి నష్టాలు జరగవన్నారు. 28 జిల్లాలతో రాష్ట్ర స్వరూపం పూర్తిగా ఆయా ప్రాంతాల అవసరాలు, పరిస్థితులు, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చేసింది తప్ప ఇందులో ఎలాంటి రాజకీయాలు, ఎవరి స్వార్థాలు లేనేలేవని స్పష్టం చేశారు.

జిల్లాల పునర్విభజనని ప్రజలందరూ అర్థం చేసుకుని సంపూర్ణ మద్దతు తెలుపుతూన్నా, కొంతమంది వైసీపీ నాయకులు మాత్రం పనికట్టుకొని చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మరన్నారని కాలవ వెల్లడించారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

### - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



**గార్లదిన్నె –సూర్య వాస్తవం , డిసెంబర్ 31:** శింగనమల నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు కూటమి పార్టీ నాయకులకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు అందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025వ సంవత్సరంలో ఎదురైన చేదు జ్ఞాపకాలను చెరిపివేసి 2026 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఉప్పొంగిన ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ కొత్త ఏడాదికి స్వాగతం పలకాలన్నారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని ఆమె కోరుకున్నారు. నూతన సంవత్సరంలోనూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఐశ్వర్యం, సకల సంపదలు, సుఖ సంతోషాలు చేకూరాలన్నారు. ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇస్సాకు కుటుంబానికి

# జీసస్ గ్రేస్ సహాయనిధి

### - వైద్య నిమిత్తం నగదు అందజేసిన పాస్టర్లు
### - అందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు



**రాయదుర్గం –సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** జీసస్ సహాయనిది పరిచర్య ద్వారా ప్రతినెల అవసరతలు ఉన్న పాస్టర్లకు జీసస్ గ్రేస్ సహాయనిధి పరిచర్య సహాయ సహకారాలు అందజేస్తున్నారు. దేవుని కృపలో రాయదుర్గం పట్టణంలో రాయదుర్గం పరిసర ప్రాంతాలు ప్రభువు సేవ చేస్తున్నటువంటి సేవకులు మరియు దాతృత్వం కలిగిన వారు జీసస్ సహాయనిధి పరిచర్య ద్వారా ప్రతి ఒక్కరూ సొంతముగా కొంత సొమ్ము వారిలోని ప్రతి నెల సొమ్ము అనారోగ్యం, ఇబ్బందుల్లో ఆర్థిక సమస్యలతో ఉన్నటువంటి వారికి ఈ సహాయనిధి అందజేస్తున్నామని జీసస్ సహాయనిధి పరిచర్యలో ఉన్నటువంటి గ్రూప్ సభ్యులు పేర్కొన్నారు గత నెల క్రింద బ్రదర్ ఇస్సాకు కుమార్తె చేయి ఫ్రాక్చర్ కావడంతో ఆసుపత్రి ఖర్చులు గాను జీసస్ గ్రేట్ సహాయ నిధి కింద బుధవారం 3000 రూపాయలను అందజేయడం జరిగింది ఇటువంటి పరిచర్య ద్వారా అనేకులకు మేలు జరుగుతుందని ఈ పరి చర్య ద్వారా మునుమందుకు అనేక కార్యక్రమాలు చేస్తామని సహాయనిధి పరిచర్య సభ్యులు తెలిపారు. సహాయం పొందుకున్న బ్రదర్ ఇస్సాకు గ్రూప్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. యేసుక్రీస్తు దేవుడు 2026వ సంవత్సరం అంతా అందరి కుటుంబాల్లో ఆరోగ్యము సమాధానము నెమ్మది కాపుదల భద్రత అనుగ్రహించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జీసస్ గ్రేస్ సహాయనిది బృందం యాకోబు ఇస్సాకు, గోపీచంద్, సమూయేలు, జాన్ పాల్, జాన్సన్, భీమేష్ ,ఉమేష్, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగించాలి

### - కానిపక్షంలో రాయచోటి ప్రత్యేక జిల్లా చేయాలి
### - వివిధ రాజకీయ పార్టీల నాయకుల డిమాండ్



**రాయచోటి–సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** ప్రపంచం మొత్తం నూతన సంవత్సర వేడుకల్లో ఆనందోత్సహాలతో ఉంటే... రాయచోటి ప్రజలను మాత్రం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు దేనని డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ , ఐయుయంఎల్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎస్ భాష, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి మన్సూర్ అలీ ఖాన్ అన్నారు, బుధవారంఠాణా సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలో వెనుకబడిన ప్రాంతాల్లో ఒకటైన రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా మార్చి అభివృద్ధి వైపుకొనసాగుతున్నటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో ఊహించని విధంగా జిల్లా కేంద్రాన్ని తరలించడం అమానుషమని, ఇది చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాయచోటి ప్రజల అభిప్రాయాన్ని సేకరించకుండా సీఎం స్థాయిలో ఉండి మూడు సంవత్సరాల పాటు కూడా జిల్లా కేంద్రంగా కొనసాగ కుండా మూడు రోజుల్లో తరలించడం సరికాదని అన్నారు. ఎన్నికలవేళ రాయచోటినే కేంద్రంగా కొనసాగిస్తామని చెప్పి ఇప్పుడు ఏకాకిగా చేసి జిల్లా కేంద్రంగా రద్దు చేయడం సబబు కాదని వారు చెప్పారు. గతంలో తాలూకాగా కొనసాగుతున్న అభివృద్ధికి నోచుకోని రాయచోటి ప్రాంతాన్ని చుట్టుపక్కల మండలాలతో కలిపి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే రద్దుచేసి రాయచోటి నే కేంద్రంగా కొనసాగించాలని లేనిపక్షంలో రాయచోటిలోని అన్ని రాజకీయ పార్టీల శ్రేణులను, ప్రజాసంఘాల నాయకులను కలుపుకొని సంయుక్తంగా రాయచోటి జిల్లా ఏర్పడేందుకు భవిష్యత్ కార్యాచరణ గురించి త్వరలో తెలియజేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బాబా సర్దార్, పఠాన్ ఖాదర్ ఖాన్, అమీర్ భాష, షబ్బీర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేసిన

# మార్కెట్ యాడ్ ఛైర్మన్ హనుమంత్ రెడ్డి

**రాయదుర్గం – సూర్య వాస్తవం, డిసెంబర్ 31 :** మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్లు రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు ఆదేశాలు మేరకు మార్కెట్ యార్డ్ ప్రతి ఇంటికి వెళ్లి వృద్ధులకు వితంతువులకు వికలాంగు లకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి మాట్లాడుతూ :: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి ప్రతి నెల రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు పెన్షన్లు అందించే పండుగగా రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ప్రత్యేక శ్రద్ధతో ప్రతి నెల ఒకటవ తేదీ న ప్రజల ఇంటి ముంగుటకు పెన్షన్లు అందిస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని మరింత అప్పుల్లో నెట్టిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ప్రతినెల 1వ తేదీ జీతాలు ఇవ్వడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వంతో డబ్బులు లేకుండా చేశారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవంతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల జీతాలు ఇస్తున్నారని , ఆ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొండి మల్లికార్జున, అంగడి రాజశేఖర్, కురుబ శంకర్, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి రెవెన్యూ సెక్రెటరీ దివ్య రూపా సచివాల సిబ్బంది మహిళలు టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** నూతన సంవత్సర వేడుకలను ప్రజలు శాంతియుతంగా, చట్ట నిబంధనలను పాటిస్తూ జరుపుకోవాలని లక్కిరెడ్డిపల్లి ఎస్సై శోభ తెలిపారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుగులి ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ నుంచి మూడు రోడ్ల కూడలి వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేసినట్లు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. రాత్రి 8 గంటల నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఒక్కరోజు ముందుగానే పెన్షన్లపంపిణీ



**కణేకల్ –సూర్య వాస్తవం,డిసెంబర్ 31 :** కణేకల్ మండలంలోని బుధవారం రోజున పెన్షన్ పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు పెన్షన్లు ఒక రోజు ముందుగానే పంపిణీ చేసినట్లు లాలెప్ప, ఆనంద్ రాజులు తెలిపారు. జనవరి ఒకటో తేదీన సెలవు రోజు కాబట్టి ముందుగానే గ్రామంలో ఇంటి ంటికి వెళ్లి పెన్షన్లను చెరువు సంఘం అధ్యక్షులు బిటీ, రమేష్, కార్యకర్తలు మరియు ఫస్ట్ వార్డ్ అల్తాఫ్ మరియు సచివాలయం సిబ్బంది కూడా అందరు కలిసి పెన్షనర్లకు పెన్షన్ పంపిణీ చేశారు. హనుమాపురం గ్రామంలో కూడా ప్రెసిడెంట్ జయ రామ చౌదరి ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ చేశారు, అనంతరం తెలుగుదేశం నాయకులైన లాలెప్ప ఆనంద్ రాజులు మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రైతుడిపో చాందు మాట్లాడుతూ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతులు, గ్రామస్తులు అందరూ దేవుడి దయతో మంచి పంటలు పండించి, అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యంగా కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## సివిల్ రైట్స్ డేపై అవగాహన



**కనేకల్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** కనేకల్ మండలం కలేకుర్తి గ్రామం లోని ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్ డే సందర్భంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ విశ్వనాధ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కల్పించిన హక్కులు, వారుపొందవలసిన న్యాయపరమైన మరియు సామాజిక హక్కులపై ప్రజలకు వివరించారు. ఎస్సీ కాలనీలో నివసించే ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలను నిర్భయంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కా రానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. హక్కులపై అవగాహన కలిగి ఉండడం ద్వారా అన్యాయాలను ఎదుర్కొని న్యాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కనేకల్ డిప్యూటీ తహశీల్దార్, కనేకల్ పోలీస్ శాఖ వారు, కలేకుర్తి గ్రామ రెవెన్యూ అధికారులు, ఎస్సీ కాలనీకి చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి సంక్షేమ పాలనే శ్రీరామరక్ష

### - పేదలకు ఆర్థిక భరోసా ఎన్టీఆర్ భరోసా
### - టీడీపీ మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి

**వేంపల్లి –సూర్య వాస్తవం , డిసెంబర్ 31:** మండలంలోని అమ్మగారిపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీని కూటమి నాయకులు, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆర్థిక భరోసా ఎన్టీఆర్ భరోసా అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి సంక్షేమ పాలనే శ్రీరామరక్ష అని ఎన్నికల్లో చెప్పిన సూపర్ సిక్స్ హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని, ఒక పక్క అభివృద్ధి, ప్రజా సంక్షేమం దిశగా పాలన సాగుతుందని, అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, సీనియర్ నాయకులు బాలస్వామి రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామ వేమకుమార్, క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్, డక్కా రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# ఖాకీ నీడలో 37 ఏళ్ల ప్రస్థానం

- నేడు పదవీ విరమణ
- ఏఏఓ త్రినాథ్ సత్యంకు జిల్లా పోలీస్ శాఖ 'ఆత్మీయ వీడ్కోలు'



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** ఒక వ్యక్తి జీవితంలో సగానికి పైగా కాలాన్ని ఒకే వ్యవస్థకు అంకితం చేయడం అంటే అది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు.. అదొక తపస్సు. 1989లో చిత్తూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా మొదలైన జె.త్రినాథ్ సత్యం ప్రస్థానం, నేడు అన్న మయ్య జిల్లా ఏఏఓ (అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్) హోదాలో పదవీ విరమణ అత్యంత గౌరవప్రదంగా ముగిసింది. బుధవారం రాయచోటిలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఈ మధుర క్షణాలకు వేదికైంది. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వీడ్కోలు సభ కేవలం ఒక అధికారిక కార్యక్రమంలా కాకుండా, ఒక కుటుంబ వేడుకలా సాగింది. సత్యం సేవలను గుర్తుచేసుకున్న ఎస్పీ . ఎంతో ఆత్మీయంగా మాట్లాడారు.



"త్రినాథ్ సత్యం గత 37 ఏళ్లుగా పోలీసు శాఖలో వివిధ హోదాల్లో విశాఖపట్నం నుండి వచ్చి నిబద్ధతతో పనిచేశారు. ఈ సర్వీస్ రిజిస్టర్ లను ఆన్లైన్లో అప్లోడ్ చేయించడంలో టాప్ 10 లో అన్నమయ్య జిల్లాను నిలిపారని కొనియాడారు. పదవీ విరమణ అనేది ఒక బాధ్యత ముగింపు మాత్రమే, కానీ మీ కొత్త ప్రయాణానికి ఇది ఆరంభం. మీరు యూనిఫామ్ వేయకపోయినా, ఎప్పటికీ మన పోలీస్ కుటుంబంలో సభ్యులే. మీకు ఏ అవసరం వచ్చినా, ఈ కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి" అంటూ ఎస్పీ ఇచ్చిన అభయం సత్యం కుటుంబంలో ఎంతో ధైర్యాన్ని నింపింది. అనంతరం సత్యంని దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసి గౌరవించారు. సత్యం ప్రయాణం నేటి తరం సిబ్బందికి ఒక స్ఫూర్తి. చిత్తూరులో మొదలై, పార్వతీపురం మన్యం జిల్లాలో సేవలందించి, గత ఎనిమిది నెలల క్రితం అన్నమయ్య జిల్లాకు వచ్చిన ఆయన, ఎక్కడా మచ్చ లేకుండా తన 37 ఏళ్ల సర్వీసును పూర్తి చేసుకున్నారు. సన్మానం అనంతరం సత్యం గారు మాట్లాడుతూ "నా ఎదుగుదలకు, నా కుటుంబ క్షేమానికి పోలీస్ శాఖే వెన్నెముక. ఈ రోజు ఎస్పీ స్వయంగా నన్ను ఇంతలా గౌరవించడం నా జీవితంలో మర్చిపోలేని అదృష్టం" మా సిబ్బంది సహకారంతోనే నేను విజయం సాధించానన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి, పలువురు సీఐ లు, ఆర్.ఐ లు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐలు లు, డి.పి.ఓ సిబ్బంది మరియు మహిళా పోలీసులు పాల్గొని సత్యం గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యం కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఒక నిబద్ధత గల అధికారికి దక్కిన ఈ గౌరవం, అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖలోని ప్రతి ఉద్యోగికి గర్వకారణంగా నిలిచింది.

# నూతన సంవత్సర సంకల్పంతో అభివృద్ధి రాజకీయానికి పదును

- 2026లో సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలకు మరింత వేగం

**నాయుడుపేట– సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధిని కేంద్రంగా చేసుకొని సూళ్లూరు పేట నియోజకవర్గం స్థిరమైన ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని నియోజకవర్గ నాయ కత్వం వెల్లడించింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించు కుని నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, శ్రేయో భిలాషులకు ముందస్తు శు భాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే 2026లో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని స్పష్టం చేశారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు శ్రీ నారా లోకేష్ మార్గదర్శకత్వంలో, కేంద్రంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో 2025 సంవత్సరంలో సూళ్లూరుపేట నియోజకవర్గం అభివృద్ధి రంగంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజలకు నేరుగా ఉపయోగపడే సంక్షేమ పథకాల అమలులో నియోజక వర్గం ముందంజలో నిలిచిందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి పాలన సాగించడమే లక్ష్యంగా పనిచేశామని, ప్రజల విశ్వాసం, కార్యకర్తల సహకారమే తనకు ప్రధాన బలమని పేర్కొన్నారు. అదే నమ్మకంతో, అదే ఉత్సాహంతో 2026లో మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. సూళ్లూరుపేటను రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని వెల్లడించారు. నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సంతోషం, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. రైతులు, కార్మికులు, యువత, మహిళలు, వృద్ధులుఅందరికీ మేలు చేకూరే విధంగా పాలన కొనసాగుతుందని భరోసా ఇచ్చారు. అదే సమయంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా క్యాంప్ కార్యాలయానికి వచ్చే అభిమానులు, కార్యకర్తలు పూలదండలు, శాలువాలు తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి అందిస్తున్న మద్దతు, ప్రజల ఆశీస్సులే తనకు అతిపెద్ద బహుమతిగా పేర్కొన్నారు. "ప్రజల నమ్మకమే నా రాజకీయ బలం. సూళ్లూరుపేట అభివృద్ధే నా నూతన సంవత్సర సంకల్పం," అని అన్నారు.

## ఆదర్శప్రాయుడు బైరిపోగు లక్ష్మన్న

- ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు



**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 31 :** నిరుపేద కుటుంబంలో పుట్టినా.. ఎక్కడా కూడా అధైర్య పడకుండా రెక్కల కష్టంతో పిల్లలకు ఉన్నత చదువులు చెప్పించి ప్రయోజకులను చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన వ్యక్తి బైరిపోగు లక్ష్మన్న అని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు అన్నారు.లక్ష్మన్న పెద్ద కర్మను పురస్కరించుకొని కనకదిన్నె గ్రామంలోనే బుధవారం ఆయన స్వగృహంలో సంతాపసభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.అనంతరం సువర్ణ రాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈ.నాగరాజు గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పార రాఘవేంద్ర, సీపీఎం నాయకులు రమేష్, రాము, సుధాకర్, మాణిక్యంలు మాట్లాడుతూ.. పూర్వం దళితులు అంటే అంటరాని తనం, అస్పృశ్యత ఉండేదన్నారు. దీనికి తోడు నిరక్షరాస్యత కూడా ఎక్కువగా ఉండేదన్నారు. ఒక పేదరికం..మరో పక్క సామాజిక కట్టుబాట్లు, నిరక్షరాస్యత ఉన్నా అన్నిటిని ఎదుర్కొని తన రెక్కల కష్టంతో కుటుంబాన్ని పోషిస్తూనే..మరో పక్క తనలాగా తన పిల్లలు ఇబ్బంది పడకూడదనే ఆలోచనతో పిల్లలందరినీ ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులుగా తీర్చిదిద్దడం నిజంగా అభినందనీయం అన్నారు.ఆయన నేడు మన మధ్యలో లేక పోయినా ఆయన అనుసరించిన మార్గం,జీవితం ఆదర్శనీయం అన్నారు.కుమారులు, పిల్లలు కూడా ఆయన మార్గంలో నడిచి అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కుమారులు బి.రంగస్వామి ముద్దురంగడు, ఏపీయూడబ్ల్యూజే పత్తికొండ నియోజకవర్గ అధ్యక్షులు బి.ఎం.సాల్ రంగడు,పాండురంగడు, కోడలు అంజనమ్మ, సుగుణమ్మ, శాంతకుమారి, లక్ష్మి, కూతుర్లు రంగమ్మ, రంగమ్మ, చిన్న రంగమ్మ, అల్లుళ్ళు పాండు, ఆనందు,మనవళ్లు మనవరాలు సాగర్, అభిలాష్, మహీధర్, సంతోష్, రక్షిత, స్నేహ, నాగయ్య, వెంకటేష్, రామాంజనేయులు, రఘువీరా, రాము, సుధా కర్, శంకర్, సంజప్ప, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, సమృద్ధి తీసుకురావాలి

- జనసేన నేత డాక్టర్ దాసరి రవిశంకర్
- రాష్ట్ర ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రవిశంకర్

**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజానీకానికి జనసేన పార్టీ సీనియర్ నేత డాక్టర్ దాసరి రవిశంకర్ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా పాలన సాగాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్తు, రైతుల శ్రేయస్సు కోసం అందరూ కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ దాసరి రవిశంకర్ ఈ సందర్భంగా తెలిపారు. 2026 సంవత్సరం రాష్ట్రానికి సానుకూల మార్పులు తీసుకురావాలని, ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.



# అన్నమయ్య జిల్లా అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుంది

- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్
- మదనపల్లి కేంద్రంగా ప్రారంభమైన నూతన అన్నమయ్య జిల్లా



**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** ప్రజల ఆకాంక్షల మేరకు మదనపల్లి కేంద్రంగా ఏర్పాటైన నూతన అన్నమయ్య జిల్లా అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం నూతన అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని అధికారికంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రారంభించారు. ముందుగా జిల్లా కలెక్టర్ పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. నూతన కలెక్టరేట్ కారంభానికి ముందు కలెక్టరేట్ ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు సాదర స్వాగతం పలికారు. అనంతరం నూతన జిల్లా కలెక్టరేట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఎస్.బీ కానిస్టేబుల్‌కు ప్రశంసా పత్రం




**గుత్తి – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** గుత్తి పట్టణానికి చెందిన ఎస్.బీ(స్పె షల్ బ్రాంచ్) కానిస్టేబుల్ మోహన్ విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, క్రమశిక్షణ,అప్రమత్తతకు గాను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. పోలీస్ శాఖ ప్రతిష్ట ను పెంచేలా ఆయన చేసిన సేవలను గుర్తించిన జిల్లా పోలీసు యంత్రాంగం ఈ గౌరవాన్ని ప్రదానం చేసింది.సాధా రణ విధుల్లో భాగంగానే కాకుండా ప్ర త్యేక సమాచార సేకరణ,శాంతిభద్ర తల పరిరక్షణ,సమయ స్ఫూర్తితో తీ సుకున్న చర్యల వల్ల కీలక అంశాల్లో విజయవంతమైన ఫలితాలు సాధ్యం అయ్యాయని తెలిపారు.ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,క్ర మ శిక్షణతో పాటు విధి పట్ల అంకిత భావం ఉన్న పోలీస్ సిబ్బందే శాఖకు బలమని అన్నారు.మోహన్ వంటి సిబ్బంది ఇతరులకు ఆదర్శంగా నిలు స్తారని పేర్కొన్నారు.భవిష్యత్తులోను ఇదే తపనతో విధులు నిర్వహించాల ని ఆకాంక్షించారు. ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా కానిస్టేబుల్, మోహన్ మాట్లాడుతూ,ఉన్నతాధికా రుల గుర్తింపు తనకు మరింత బాధ్య తను పెంచిందని,ప్రజల రక్షణే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ గౌరవం తన కుటుంబ సభ్యులు,సహచరుల కు గర్వకారణమని అన్నారు.

## ఎన్. టి.ఆర్ భరోసా పింఛను పంపిణీలో పాల్గొన్న ప్రజాప్రతి నిధులు



**గుత్తి – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** గుత్తి పట్టణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ఎన్. టి.ఆర్ భరోసా పింఛను పంపిణీలో భాగంగా ఒక రోజు ముందు అనగా 31.12.20 25 నాడే పింఛను పంపిణీ చేసిన మున్సిపాలిటీ పరిధిలో 10వ వార్డు కార్మిక శాఖ బోర్డు ఛైర్మెన్ వెంకటశివు డు యాదవ్ మరియు మున్సిపల్ క మీషనర్ బి.జబ్బార్ మియా చేతుల మీదుగా పింఛను పంపిణీ కార్యక్ర మం జరిగినది.ఈ పింఛను పంపిణీ శుభ సంధర్భంగా కొత్త సంవత్సరం శుభాకాంక్షలను పురస్కరించుకుని 10వ వార్డు యందు సచివాలయ సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలను పించనుదారుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నామని పించనుదారులు కూటమి ప్రభుత్వా నికి కృతజ్ఞతలు తెలియజేశారు. మొ త్తం పింఛన్లు 6057 కు గాను 5694 పింఛన్లను 94% పంపిణీ చేసి జిల్లా స్థాయిలో మెరుగైన ప్రోగ్రెస్ సాధించా మని కమీషనర్ బి.జబ్బార్ మియా తెలిపారు.ఈ రోజు సాధ్యమైనంత వరకు 100% పింఛను పంపిణీ పూర్తి చేయుటకు సచివాలయ సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశామని తెలియ జేశారు.పింఛనుదారులు ఎవరైనా ఈరోజు సమయంలో పింఛను అంద క మరియు వ్యక్తిగత కారణాల వలన దూర ప్రాంతాల యందు బాటుకుతె రువుకు వెళ్లి వచ్చే వారు పింఛను అందకపోతే 2.1.2026 నాడు సచి వాలయ సిబ్బంది తమ ఇంటి వద్దకు వచ్చి పంపిణీ చేస్తారని కమీషనర్ బి.జబ్బార్ మియా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాంబా బు, మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పవన్ యాదవ్, టిడిపి యస్. సి సెల్ టౌన్ ప్రెసిడెంట్ కృష్ణ గోపాల్, టిడిపి నాయకులు సుధాకర్ నాయు డు,బిజెపి జిల్లా నాయకులు తిమ్మారె డ్డి,గుత్తి టౌన్ బిజెపి నాయకులు బా లకృష్ణ,వి.ఆర్.ఓ నాగరాజు,డి.పి.ఓ నరేష్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నా రు.గుత్తి మునిసిపాలిటీ పింఛను దా రులందరికి మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా పింఛను పంపిణీ కార్యక్రమం ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామని ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు.

# బాబు పాలనలో...ప్రగతి రథం పరుగులిడుతోంది

**రాయదుర్గం - సూర్య వాస్తవం, డిసెంబర్ 31 :** చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం... చేస్తున్న అభివృద్ధితో... రాష్ట్రంలో ప్రగతిరథం పరుగు లెడుతోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హర్షం వ్యక్త పరిచారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం ఆయన విలేకరులతో కూటమి ప్రభుత్వ ఏడాదిన్నర పాలనను విశ్లేషించారు. ప్రభుత్వం సాధించిన విజయాలు ఏడాది చివరిలో ఒక్కసారి మననం చేసుకోవడానికి అవకాశం ఏర్పడిందన్నారు. వెంటిలేటర్ పై ఉన్న ఆర్థిక వ్యవస్థ... గాడి తప్పిన పాలన యంత్రాంగం... హెచ్చు పెరిగిపోయిన నేరాలు, ఘోరాలు... ఇవన్నీ ఏడాదిన్నర కిందట చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పీఠం అధిష్టించడానికి ముందున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దురావస్తనీ ఆయన సంబోధించారు. ఇట్లాంటి పరిస్థితుల్లో చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన తొలి అడుగునే సంక్షేమానికి ముందడుగుగా మార్చుకు న్నార న్నారు. ఎవరైతే స్వతహాగా బతకలేక ప్రభుత్వంపై ఆధారపడి జీవనం సాగించే పరిస్థితుల్లో ఉన్నారో వాళ్లందర్నీ ఆదుకోవడానికి పెద్ద ఎత్తున పెన్షన్లను పెంచడం గొప్ప విప్లవమన్నారు. ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వం ప్రతినెల సహాయం చేయడం అనేది చాలా గొప్ప విషయన్నారు. ఏడాదిన్నర కాలంలో రూ.50 వేల కోట్ల సామాజిక పెన్షన్లపై ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఏడాదికి సుమారు రూ.33వేల కోట్ల రూపాయలు పెన్షన్ కింద ఇవ్వడమన్నది గొప్ప దయార్ద్ర హృదయం కలిగిన చంద్రబాబు నాయుడుకే సాధ్యమైంద న్నారు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన ఆరు హామీల్లో ఏడాదిలోని 90శాతం అమలు చేయడం జరిగిందన్నారు. 18 ఏళ్లు నిండిన మహిళలకు 59 సంవత్సరాల వరకు నెలకు రూ.1500 ఇస్తామన్న హామీ మినహా... మిగిలిన ఐదు పథకాలపై ఏడాదికి రూ.65వేల నుంచి రూ.67 వేల కోట్ల ఖర్చు



చేసినట్లు వివరించారు. మొత్తం మీద రూ.71,055 కోట్ల సంక్షేమానికి ఖర్చు పెట్టినట్టు చెప్పారు. లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం అందించిన పథకాలకే ఈ మొత్తం ఖర్చు చేయడం జరిగిందన్నారు. అందులో రూ.50,000 కోట్లు పింఛన్ల రూపంలో ఇవ్వగా, తల్లికి వందనం ద్వారా 67.27లక్షల మంది పిల్లలకి రూ.10,090 కోట్ల, స్త్రీ శక్తి కింద ఆర్టీసీ బస్సుల్లో బాలికలు, మహిళలకు ఉచిత ప్రయాణం కింద రూ.1144కోట్ల, అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మంది రైతులకు రూ.6310, దీపం కింద ఒక్క కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్ లో చొప్పున రూ.2684 కోట్లు పంపిణీ చేశామన్నారు. మెగా డీఎస్సీలో 15,941 ఉపాధ్యాయుల నియామకాలు చేసామనీ, .మూతబడిన అన్న క్యాంటీన్ తిరిగి ప్రారంభంచేసి పేదలకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. వాహన మిత్ర పేరుతో ఆటో డ్రైవర్లకు రూ.15వేలు చొప్పున సాయం అందించామన్నారు. కేవలం సంక్షేమానికి పరిమితం కాకుండా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ఒకేసారి 13వేల గ్రామ సభలు పెట్టామన్నారు. పల్లె పండుగల ద్వారా 4వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు నిర్మించడం జరిగిందనీ వివరించారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన పోలవరం, అమరావతి ప్రాజెక్టు పనులు పరుగులు పెట్టించడం జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును మార్చే పనులను వేగవంతం చేయడంతో పాటు... విశాఖపట్నం ఉక్కును కాపాడుకోగలిగామని తెలిపారు. విశాఖ సమ్మిట్ కు అంతర్జాతీయ బహుళ జాతి సంస్థలను ఆహ్వానించి వారి ద్వారా రూ.13.5 లక్షల కోట్ల పెట్టు బడులను రాష్ట్రానికి తీసుకురావడం జరుగుతోందన్నారు. చంద్రబాబు నాయుడు పాలన సామర్థ్యం, పరిపాలన అనుభవం, ప్రపంచ దేశాల్లో ఆయనకున్న పేరు ప్రఖ్యా తులే వీటన్నింటికీ కారణాలుగా చెప్పుకోవచ్చున్నారు. అట్లాంటి గొప్ప పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రికి ఈ రాష్ట్ర ప్రజలందరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఒకవైపు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే వెనుకబడిన ప్రాంతాలపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. మల్యాల నుంచి జీడిపల్లి వరకు హంద్రీనీవా మొదటి దశ పనులతో పాటు రెండో దశ పనులకు రూ.మూడు వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. జీడిపల్లి, బైరవనితిప్ప ప్రాజెక్ట్ పనులు ప్రారంభమయ్యాయన్నారు. అనంతపురం జిల్లాకు జీవనాధారంగా ఉన్న హెచ్ ఎల్ సి మరమ్మతులకి 30 కోట్ల రూపాయలు ఖర్చు చేసి చాలా వరకు పనులను పూర్తి చేయగలిగామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, యువ నాయకుడు లోకేష్ బాబు సాంకేతిక పరిజ్ఞానం ఇవన్నీ ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నాయన్నారు. 75 సంవత్సరాల వయసులో నిరంతరాయంగా ఈ రాష్ట్ర ప్రగతి కోసం ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరాయంగా శ్రమిస్తున్న చంద్రబాబు నాయుడుకు ప్రజలు తమ ఆశీస్సులు, కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ సహకారమందించాలని కాలవ విన్నవించారు.

# 2025లో తగ్గిన క్రైమ్ రేట్...!

- పోలీసుల పనితీరు భేష్...
- శాంతి భద్రతలు బలోపేతం
- జిల్లా ఎస్పీ పి. జగదీష్







**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** అనంతపురం జిల్లాలో 2025 సంవత్సరానికి సంబంధించి నేరాల సంఖ్య గణనీయంగా తగ్గినట్లు జిల్లా ఎస్పీ పి.జగదీష్ వెల్లడిం చారు. సమర్థవంతమైన పోలీసింగ్, ప్రజల సహకారం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వల్ల జిల్లాలో శాంతి భద్రతలు మరింత బలోపేతమయ్యాయని ఆయన తెలిపారు. 2024లో జిల్లాలో మొత్తం 8,841 నేరాలు నమోదు కాగా, 2025లో అవి 6,851కు తగ్గి సుమారు 22.5 శాతం తగ్గుదల నమోదైంది. ఇది ప్రజా భద్రతలో స్పష్టమైన పురోగతికి నిదర్శనమన్నారు. దొంగతనాల కేసులు గత ఏడాదితో పోలిస్తే స్వల్పంగా తగ్గాయని ఎస్పీ తెలిపారు. 2024లో 530 కేసులు నమోదుకాగా, 2025లో 527 కేసులు మాత్రమే నమోదయ్యాయి. పోగొట్టుకున్న సొత్తు రికవరీలో కూడా మెరుగుదల కనిపించిందని, 2025లో 55 శాతం ఆస్తిని రికవరీ చేయగలిగామని పేర్కొన్నారు. ముఖ్యంగా చైన్ స్నాచింగ్లు, మర్డర్ ఫర్ గెయిన్ కేసులు గణనీయంగా తగ్గాయని చెప్పారు. హత్య లు, హత్యాయత్నాలు వంటి శారీరక నేరాలు కూడా తగ్గు ముఖం పట్టాయి. హత్యల సంఖ్య 57 నుంచి 42కు, హత్యా యత్నాలు 66 నుంచి 59కు తగ్గాయి. మొత్తం శారీరక నేరాలు సుమారు 7 శాతం తగ్గినట్లు గణాంకాలు వెల్లడిస్తు న్నాయి. మహిళలపై జరిగే నేరాల నియంత్రణకు ప్రత్యేక ద ృష్టి సారించినట్లు ఎస్పీ తెలిపారు. మహిళలపై నేరాలు 733 నుంచి 644కు తగ్గాయి. మహిళల హత్యలు 56 శాతం తగ్గడం గమనార్హమన్నారు. అత్యాచారాలు, మ్యారిటల్ క్రై మ్స్, పోక్సో కేసుల్లో కూడా తగ్గుదల నమోదైందని చెప్పారు. ఆపరేషన్ ట్రేస్ ద్వారా తప్పిపోయిన మహిళలు, బాలికలను గుర్తించి కుటుంబాలకు అప్పగించినట్లు తెలిపారు. రోడ్డు భద్రత చర్యల వల్ల ప్రమా దాలు తగ్గాయని జిల్లా ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు 544 నుంచి 496కి తగ్గగా, మ ృతుల సంఖ్య 343 నుంచి 291కు తగ్గిందని. డ్రంకన్ డ్రైవ్ కట్టడి, హెల్మెట్ సీట్ బెల్ట్ అమలు, స్టాప్ వాష్ అండ్ గో కార్యక్రమాలు ఫలితా లిచ్చాయని చెప్పారు. సైబర్ నేరాలు పెరుగు తున్నప్పటికీ, పోలీసుల సత్వర చర్యల వల్ల రూ.67.92 లక్షల మొత్తాన్ని నిలిపివేయగలిగామని తెలిపారు. సైబర్ సురక్ష కార్యక్ర మం ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగిందని అన్నారు. జిల్లాలో మత్తుపదార్థాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 13 ఎన్ డి పి ఎస్ కేసులు నమోదు చేసి 51 మందిని అరెస్టు చేయడంతో పాటు, భారీగా గంజాయిని స్వాధీనం చేసుకు న్నామని రెండు కేసుల్లో నింది తులకు జైలు శిక్షలు పడటం గర్వకారణ మన్నారు. డయల్ 100 /112 సేవలు, పి.జి. ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారం మీ మొబైల్ మీ ఇంటికి వం టి వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువైన పోలీసింగ్ అందిం చామని ఎస్పీ తెలిపారు. సేఫ్ అనం తపురం లక్ష్యంగా ప్రజల సహకా రంతో నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, మహిళల రక్షణకు జిల్లా పోలీస్ శాఖనిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీపి.జగదీష్ స్పష్టం చేశారు.





# ఘనంగా పదవీ విరమణ సన్మాన సభ



**అనంతపురం - సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో హెచ్‌ఈఈఓగా పనిచేస్తున్న ఎం త్యాగరాజు పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ త్యాగరాజు వైద్య ఆరోగ్యశాఖలో గత 43 సంవత్సరాలుగా సుదీరంగా వివిధ హోదాలలో పనిచేయడం జరిగిందని పనిచేసిన ప్రతి చోట అంకితభావంతో,క్రమశిక్షణతో పని చేసి అధికారులతో మంచి వ్యక్తిగా గుర్తింపు పొందారాని తెలిపారు. ఆయన యొక్క శేష జీవితం ఆరోగ్యంగా ఉండేలా దేవుడు ప్రసాదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చేతులమీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బంది, బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు టీవీ అధికారి డాక్టర్ జయలక్ష్మి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ విషు?మూర్తి కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు,డెప్యూటీ హెచ్‌ఈఓ గంగాధర్, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ ఎన్జీవో అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మాధవ, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ బాబు, సి హెచ్ ఓఅండ్ ఎంపీహెచ్‌ఈ ఓ అసోసియేషన్ మోహన్ బాబు,లక్ష్మన్న కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరంలో ప్రతి పనీ విజయం సాధించాలి

- ఏపీ పోలీస్ ఆఫీసర్స్ సంఘం అసోసియేషన్ ఈసీ మెంబెర్ తలారి పెద్దయ్య



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకొని ఏపీ పోలీస్ ఆఫీసర్స్ సంఘం అసోసియేషన్ ఈసి మెంబెర్ తలారి పెద్దయ్య శుభా కాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూతన సంవత్సరం వేడుకలను కుటుంబ సభ్యులు, స్నేహితులతో ప్రజలంతా సంతోషంగా గడుపు కోవాలని వారు ఆకాంక్షించారు.కొత్త సంవత్సరంలో మీరు తలపెట్టిన ప్రతి పనీ విజయం సాధించాలని అయన కోరుకున్నారు.

# నూతన సంవత్సరం వేడుకల్లో కరెంట్ షాక్‌తో యువకుడి మృతి

- హార్మోని సిటీలో విషాద ఘటన
- వ్యక్తి చనిపోయిన ఆగని ఈవెంట్
- నిర్వాహకుల నిర్లక్ష్యం...
- మృతదేహంతోనే ధర్నాకు దిగిన కుటుంబ సభ్యులు

**అనంతపురం - సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** అనంతపురం లో నూతన సంవత్సరం వేడుకలు విషాదంగా మారాయి. హైవే పై ఉన్న కార్బన్ సిటీ (హార్మోనీ సిటీ)లో నిర్వహించిన న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో పని చేస్తున్న ఓ యువకుడు కరెంట్ షాక్‌కు గురై మృతి చెందాడు.వివరాల ప్రకారం, వేడుకల ఏర్పాట్లలో భాగంగా ఎలక్ట్రికల్ పనులు చేస్తుండగా సౌకత్ (24) అనే యువకుడు కరెంట్ షాక్‌కు గురయ్యాడు. అతడు షాజహాన్ కుమారుడు కాగా, వేణుగోపాల్ నగర్, అనంతపురం నివాసి. తీవ్రంగా గాయపడిన సౌకత్‌ను ఆసుపత్రికి తరలించేలోపే మ ృతి చెందినట్లు సమాచారం.ఈ ఘటన జరిగినప్పటికీ ఈవెంట్‌ను నిలిపివేయకపోవడంపై బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మ ృతదేహంతోనే ధర్నాకు దిగిన కుటుంబ సభ్యులు, నిర్వాహకుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. నూతన సంవత్సరం వేడుకల్లో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడమే ఈ విషాదానికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## 2025లో నభూతో నభవిష్యత్ అన్న రీతిలో

# కూటమి ప్రభుత్వ విజయాలు

- మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు

**శాంతిపురం - సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో ప్రజలకు 2025వ సంవత్సరం ఒక మరుపురాని గుర్తుగా నిలిచిపోతుందని మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు తెలిపారు. కూటమి ప్రభుత్వం 2025 లో సాధించిన విజయాలపై ఆయన మీడియాకు బుధ వారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలన్నీ విజయవంతం కావడం గర్వంగా ఉందన్నారు. ఈ పథకాల విజయ పరంపర వెనుక అధికారులు, ప్రజల అమేయ సహకారం ఉందన్నారు. పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేసిన సూపర్ సిక్స్ పథకం సూపర్ హిట్ అయ్యిందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా : రూ.10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం చేయడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పథకాన్ని ఆగస్ట్ 15 న ప్రారంభించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సులభతరం చేశారని తెలిపారు. ఇప్పటి వరకు 3.25 కోట్ల మహిళల ప్రయాణానికి రూ.1,144 కోట్ల వ్యయం చేసినట్లు తెలిపారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో వారు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశాన్ని కల్పించారు. అన్నదాత సుఖీభవ తో 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది.

దీపం-2 పథకం ద్వారా ఏడాదికి 3 ఉచిత సిలిండర్లను ఇస్తూ రూ.2,684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా తో ఇప్పటివరకు రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం వ్యయం చేశారని చెప్పారు. ఏడాదిలో రూ.33,000 కోట్లు పంపిణీ, నెలకు రూ.2,750 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు మత్స్యకార భరోసా ద్వారా ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు నేతన్నలకు ఉచిత విద్యుత్, మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా ఏడాదికి రూ.15,000,ఇప్పటికే రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మంది లబ్ది పొందారని పేర్కొన్నారు. అన్నా క్యాంటిన్ ద్వారా 204 అన్నా క్యాంటిన్లు. ఇప్పటి వరకు 4 కోట్ల భోజనాలు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు జరిగింది. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ - స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ. 3,670 కోట్లు వ్యయం 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం రూ.51 కోట్లు. ఇమామ్‌లకు నెలకు రూ.10,000 మౌజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు పురోహితులకు నెలకు రూ.15,000కు వేతనాల పెంపు -నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000కు వేతనాల పెంపు చేశామని తెలిపారు. జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం , మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ, మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి తొలి సంతకం. 15,941 టీచర్ పోస్టుల భర్తీ, 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి, రూ.4,500 నుంచి రూ.12,500కు స్టైఫండ్ పెంపు. అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు - బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు. దాదాపు 84 లక్షల టన్నుల చెత్త తొలగింపు. ప్రతీ నెల 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'. డోర్ టు డోర్ కలెక్షన్ రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు. మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం. గతానికి భిన్నంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ పాలసితో కాకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ పద్ధతి ద్వారా కొత్తగా 23 పరిశ్రమ పాలసీలు, పరిశ్రమలకు రాయితీలకు దేశంలో తొలి సారి ఎస్క్రో ఖాతాలు. సీఐఐ సమ్మిట్ 610 ఒప్పందాలు. రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.55 పెట్టుబడులు, 8.23 లక్షల ఉద్యోగాలు. కొత్తగా మరో రెండు జిల్లాల ఏర్పాటుకు ప్రజామోదం, 26 నుంచి 28కి పెరిగిన జిల్లాల సంఖ్య. ఇంతే కాదు ఆంధ్ర రాష్ట్రానికి చెందిన మహిళా క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్లో అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్లో రాణించి ప్రపంచకప్ ను తీసుకురావడం గర్వకారణం అన్నారు దీనికోసం సదరు క్రీడాకారుల గ్రామాలకు రహదారి సౌకర్యాలను క్షణాల మీద చేయించి అడిగింది తడువుగా నిధులను మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు తెలిపారు

# ఇంటింటా సంక్షేమం.. ప్రజల వద్దకే ప్రభుత్వం

**- సూళ్లూరుపేటలో పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ**



**పెళ్లకూరు – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** రాష్ట్రంలో సంక్షేమ పాలనకు నాంది పలుకుతూ, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ధ్యేయమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ స్పష్టం చేశారు. సూళ్లూరుపేట మండలం కె.సి.ఎన్. గుంట గ్రామంలో లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి సామాజిక పింఛన్లను స్వయంగా పంపిణీ చేస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్థవంతమైన, పారదర్శకమైన పింఛన్ పంపిణీ వ్యవస్థను అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హతను బట్టి నెలకు రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు పింఛన్లు గౌరవప్రదంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఇది పేదలు, వృద్ధులు, వికలాంగులు, విధవులకు ఆర్థిక భరోసాను కల్పిస్తోందని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో ప్రతి నెలా సుమారు రూ.17 కోట్ల మేర పింఛన్ల పంపిణీ జరుగుతోందని, ఇది సంక్షేమంలో ఈ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపును తీసుకు వస్తోందని డా. విజయశ్రీ వివరించారు. గతంలో పింఛన్ పెంపు కోసం ఏళ్ల తరబడి నిరీక్షించాల్సి వచ్చేదని, ప్రస్తుతం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటోందని పేర్కొన్నారు. పింఛన్లతో పాటు 'తల్లికి వందనం', 'స్త్రీశక్తి', 'దీపం' పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ



వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలులో ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ పథకాలన్నీ పేద కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా రూపొందించబడ్డాయని స్పష్టం చేశారు. అర్హత ఉన్న ఒక్క లబ్ధిదారుడూ సంక్షేమ ఫలాలకు దూరం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల సంతృప్తే ప్రభుత్వ విజయమని ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ స్పష్టం చేశారు.

**వేంపల్లిలో..**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం వేంపల్లిలో స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ ఎస్ ఎం డి షబ్బీర్ తో కలిసి మండల కన్వీనర్ సింగారెడ్డి రాముని రెడ్డి, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొని పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. వేంపల్లి ఐదు, ఆరు సచివాలయం పరిధిలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వడం జరిగింది. ఎస్ ఎండి షబ్బీర్ మాట్లాడుతూ 30 సంవత్సరాల లో మొట్ట మొదటి సారిగా ఒక్కరోజులో నే రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి 2730 కోట్ల పింఛన్ల మొత్తాన్ని అవ్వ తాతలకు పంపిణీ చేసి, వారిచేత శభాష్ అనిపించుకున్న ఘనత ఒక్క చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఈ సందర్భంగాతెలియజేశారు. అలాగే 200 పెన్షన్ నుండి 2000లకు 2000 నుంచి 4 వేలకు పెన్షన్లు మంజూరు చేసి అవ్వ తాతలకు,వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు నేనున్నానంటూ భరోసా ఇచ్చి అందరితో శభాష్ అనిపించుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది అని ఈ సందర్భంగా తెలియజేశారు. మండల కన్వీనర్ సింగారెడ్డి రాముని రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు టిడిపి, కూటమి ఇచ్చిన హామీ నెరవేర్చిన ఘనత ఒక చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని అలాగే పెన్షన్ తో పాటు తల్లికి వందనం శ్రీ శక్తి దీపం పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమల్లో ఉన్నాయని ఈ పథకాలాన్ని పేదల కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా రూపొందించబడ్డాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అలాగే టిడిపి కార్యకర్తలు ఇలియాజ్, భాస్కర్, దక్కా రమేష్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.



# బలహీనమైతే గ్రామీణ పేదల భవిష్యత్తు ప్రశ్నార్థకం

**- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం**
**- ఇది గ్రామీణ పేద ప్రజలపై దాడే**
**- ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఇర్ఫాన్ బాషా ఆవేదన**





**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం, డిసెంబర్ 31 :** గ్రామీణ పేద ప్రజల జీవనాధారాలను దెబ్బతీసేలా నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం విధానాలు అమలవుతున్నాయని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా ఆరోపించారు. బడుగు, బలహీన వర్గాలకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు శాపంగా మారాయని ఆయన మండిపడ్డారు. గ్రామీణ పేదల జీవితానికి భరోసాగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం కేవలం సంక్షేమ పథకం కాదని, పని చేయాలనుకునే ప్రతి గ్రామీణ కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు తీసుకువచ్చిన హక్కు ఆధారిత చట్టమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 2006లో ఈ పథకాన్ని అమలు చేశారని గుర్తు చేశారు. అప్పట్లో వేతనాల ఖర్చును కేంద్ర ప్రభుత్వం 100 శాతం భరించగా, మౌలిక సదుపాయాలు/మెటీరియల్ ఖర్చులకు కేంద్రం 75 శాతం, రాష్ట్రం 25 శాతం నిధులు అందించి ఈ పథకం విజయవంతంగా కొనసాగిందన్నారు. కానీ నేడు బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించే విధానంగా మార్చి, రాష్ట్రాలపై భారీ ఆర్థిక భారం మోపుతోందని ఇర్ఫాన్ బాషా ఆరో పించారు. ఈ విధానం కొనసాగితే రానున్న కాలంలో ఉపాధి హామీ పథకం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విధానం కొనసాగితే రానున్న కాలంలో ఉపాధి హామీ పథకం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం బలంగా అమలైతే గ్రామాల్లో పనులు ఉంటాయని, వలసలు తగ్గుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నిలబడుతుందని తెలిపారు. అయితే నేటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల వల్ల ఈ పథకం కాగితాలకే పరిమితమైందని విమర్శించారు. నిధుల కొరత పేరుతో పనులు నిలిపివేయడం, పనిదినాలు తగ్గించడం, వేతనాల చెల్లింపుల్లో జాప్యం చేయడం ద్వారా పేద వర్గాలను




ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. గ్రామసభల ద్వారా నిర?యించాల్సిన పనులపై కేంద్రం నియంత్రణ పెంచడం గ్రామీణ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ విధానాల వల్ల వ్యవసాయ కూలీలు, మహిళలు, దళితులు, బడుగు వర్గాలు తీవ్రంగా నష్టపోతున్నాయని చెప్పారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చి, రానున్న కాలంలో పేద గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పన సాధ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇర్ఫాన్ బాషా డిమాండ్ చేశారు. పేదల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, ఉపాధి హామీ పథకాన్ని పటిష్టం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## రాయచోటి ప్రజలు
# చంద్రబాబును జీవితంలో నమ్మరు

**- డీసీసీ మాజీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్**



**రాయచోటి–సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** ద్రోహం వేరు నమ్మక ద్రోహం వేరు. చంద్రబాబు రాయచోటి ప్రజలకు నమ్మకద్రోహం చేశారని కడప డిసిసి మాజీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాయ చోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా కొనసాగిస్తానని, ఇతరుల మాటలు నమ్మొద్దని బలంగా హామీ ఇచ్చారు. ఇప్పుడు మదనపల్లెను జిల్లా కేంద్రం చేశారు. ఈ నమ్మకద్రోహాన్ని రాయచోటి ప్రజలు జీవితంలో మరిచిపోరని అన్నారు. రాయచోటి జిల్లా కేంద్రంగా మూడున్నర సంవత్సరాలుగా కొనసాగుతుంది. ప్రభుత్వపరంగా అన్ని శాఖలకు భవనాలు మౌలిక వసతులు నిర్మించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇక రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి వెంచర్లు అపార్ట్మెంట్లు నిర్మించారు. ఇంకా నిర్మిస్తున్నారు. ఇక వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది వారు ఆత్మహత్యలకు పాల్పడిన ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. అదే గనక జరిగితే దానికి చంద్రబాబు గారే బాధ్యత వహించవలసి వస్తుందన్నారు .చంద్రబాబు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల రాజంపేటకు చెందిన సుండుపల్లె, వీరబల్లి ప్రజలు కడప జిల్లా కేంద్రానికి రాయచోటి మీదుగా పోవాల్సి ఉంటుంది. రాయచోటి ప్రజలు దగ్గరనున్న కడపను కాదని కర్ణాటక బార్డర్ లో ఉన్న మదనపల్లెకు పోవాల్సి ఉంటుంది. ఇది చాలా తమాషాగా ఉన్నదని ఆయన చెప్పారు. సీఎం సర్..! ఇప్పటికైనా మించి పోయింది ఏమీ లేదు. మీ అనాలోచిత నిర్ణయాన్ని మార్చుకొని మదనపల్లెను వేరే జిల్లా చేయండి వారికి ఇచ్చిన మాట ప్రకారం. అయితే అన్నమయ్య పుట్టిన రాజంపేట మరియు పీలేరు రాయచోటి నియోజకవర్గలను కలుపుకొని అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగించండి. రాయచోటి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ ఆయన విజ్ఞప్తి చేశారు.ం

## పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

**- ఆర్డీఓ కేశవ నాయుడు డీఈవో ప్రసాద్ బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ శారదాభాయి**



**గార్లదిన్నె– సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం, కల్లూరు ఆర్ఎస్, పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ శారదాభాయి ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయుడిగా సేవలందిస్తూ, పదవీ విరమణ చేసిన కోనా కులాశేఖర రెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హాజరై ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో ఆయన చేసిన సుదీర్ఘ సేవలు, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో చేసిన కృషి అమూల్యమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు, డిప్యూటీ శ్రీ శ్రీనివాస రావు, పాఠశాల ప్రిన్సిపాల్ శారదాభాయి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిన్న జన్మదిన వేడుకలు



**వేంపల్లె – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** పెయింటర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు రామ్ గంగాధర్ (చిన్న) పుట్టిన రోజు వేడుకలను బుధవారం ఆయన అభిమానులు వేంపల్లెలో ఘనంగా నిర్వహించారు. పసుపులేటి బాబు ఆధ్వర్యంలో అభిమా నులు కేక్ కట్ చేసి, ఒకరినొకరు స్వీట్లు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్య క్రమంలో కేపీ. ప్రసాద్, పసుపులేటి బాబు, బీ.రామకృష్ణ, నాగ రాజు, రెడ్డి కిశోరు, సుదర్శన్, నరేష్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్ల పంపిణీలో కుప్పం మున్సిపాల్టీ మొదటి స్థానం



**కుప్పం – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** కూటమి ప్రభుత్వం పేదలకు ఎంతో ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న సామాజిక పెన్షన్ల పంపిణీలో భాగంగా కుప్పం మున్సిపాలిటీ మొదటి స్థానంలో నిలిచింది. తొలిరోజే 95.1 శాతం మందికి మున్సిపల్ అధికారులు పింఛను పంపిణీ చేసి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచారు. తెదేపా నేతలు, అధికారులను సమన్వయం చేసు కుంటూ మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాస్ రావు ఈ సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. 5343 మందికి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా 5081మందికి తొలిరోజు పంపిణీ చేశారు.

## జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- షేక్ సైదా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**



**పొదిలి – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈనూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, అష్టైశ్వర్యాలతో తుల తూగాలని జిల్లాలోని అధికారులకు, ప్రజాప్రతినిధులకు, పాత్రికేయ మిత్రులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, పార్టీ శ్రేణులకు అన్ని వర్గాల ప్రజానీకానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 31 :** జస్టిస్ పున్నయ్య కమిటీ సిఫారసులు వరకు ప్రతినెల 30వ తేదీన ఎస్సీ ఎస్టీ ఆవాసాలలో పౌర హక్కుల దినోత్సవం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్సీ ఎస్టీ వర్గాలు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని జిల్లా నిఘా కమిటీ సభ్యులు రాజశేఖర్ ఆకాంక్షించారు. బుధవారం బిఏ నాగిరెడ్డిపల్లి ఎస్టీ కాలనీలో సర్పంచ్ చెంచర్లపల్లి రెడ్డయ్య అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ క్రాంతి కుమార్, మండల అభివృద్ధి అధికారి రెడ్డయ్య, మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శోభ, జిల్లా నిఘా కమిటీ సభ్యులు రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకొని అభివృద్ధిలోకి రావాలని షెడ్యూల్ కులాలు షెడ్యూల్ జాతుల అత్యాచార నిరోధక చట్టం గురించి ప్రజలకు వివరించారు. మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శోభ మాట్లాడుతూ పిల్లలను క్రమశిక్షణగా ఉన్నత చదువులు చదివించుకోవాలని ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు తమ దృష్టికి గాని తీసుకొస్తే వెంటనే న్యాయం చేస్తామని అన్నారు

**పలు భూ సమస్యలు**



సురభి రత్నమ్మ సర్వేనెంబర్ 1747 విస్తీర్ణం 1- 73 సెంట్లు సుమారు 20 సంవత్సరాల అనుభవంలో ఉన్నాయి కోటే రామకృష్ణమ్మని వారు పట్టా పొందాలని తాసిల్దార్ దృష్టికి తెచ్చారు. సర్వేనెంబర్ 1746 నందు భూమి అనుభవంలో ఉన్నామని వేరే వారు పట్టా పొందారని శాంతమ్మ తాసిల్దార్ కు విన్నవించారు. సర్వే నెంబరు 511/2 విస్తీర్ణం నాలుగు ఎకరాల 75 సెంట్లు భూమిని వేరే వాళ్ళు ఆక్రమించుకున్నారు అని సమస్య పరిష్కరించాలని సభ దృష్టికి ఎర్రగుడి మారక్క తెచ్చారు. అనుభవంలో ఉన్న భూమి సర్వే నెంబర్ గుర్తించి పట్టా మంజూరు చేయాలని తోటి మేకల సుబ్బలక్ష్మి కోరారు. ఆధార్ నమోదు బర్త్ సర్టిఫికెట్ మంజూరు సిఫారసు చేయాలని తహశీల్దార్ నలుగురు అర్ఫాన్స్ సెమీ అర్ఫాన్స్ పిల్లలకు కోరారు. పౌర హక్కుల దినోత్సవంలో వచ్చిన సమస్యలను సత్వర పరిష్కారం చేద్దామని మండల తాసిల్దార్ క్రాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంచర్లపల్లి రెడ్డయ్య కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ గ్రామ రెవెన్యూ అధికారి భార్గవ్ పంచాయతీ కార్యదర్శి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పాలన

**- సామాజిక పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ**







**రాయదుర్గం – సూర్య వాస్తవం, డిసెంబర్ 31 :** ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగానే చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతోందని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణంలో బుధవారం ఆయన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా 24, 25 వార్డుల పరిధి ప్రజలతో ఆయన మాట్లాడుతూ... ఈరోజు, రేపు పండగ వాతావరణం లో పేదల సేవలో అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొత్త సంవత్సర శుభారంభాన్ని పురస్కరించుకొని ఈనెల ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్ర ఖజానా పైన అప్పుల భారం మోపి వెళ్లిపోయినా... ముఖ్యమంత్రి చంద్రబాబు తనకున్న పాలన అనుభవం, పరిపాలన సామర్థ్యంతో పెద్ద ఎత్తున వివిధ మార్గాల్లో నిధులను సమీకరించ గలుగుతున్నార న్నారు. ఆ నిధులతో సంక్షేమాన్ని ఆదర్శప్రాయంగా అమలు చేయడంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తూన్నారన్నారు. ఉజ్వలమైన భవిష్యత్తు దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నడిపిస్తున్న సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబేనన్నారు. ఆయన నాయకత్వం 10 కాలాల పాటు ఈ రాష్ట్రానికి ఉండాలనే ప్రతి పేదవాడు, ప్రతి తెలుగువాడు బలంగా కోరుకోవాల్సిన సందర్భం ఇదేనని గుర్తు చేశారు. మీరు ఏవైతే ఆశించారో కూటమి ప్రభుత్వం ఆ కోరికలు అన్నిటిని కూడా నెరవేరుస్తూనే మీరు ఊహించిన అభివృద్ధిని ఈ రాష్ట్రంలో చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, వార్డు ఇంఛార్జి ఆటో వెంకటేశులు, కావలి రవి, టంకశాల హనుమంతు, పోరాళ్ల పురుషోత్తం, యాలపుల వెంకటేశులు, పసుపులేటి నాగరాజు, సుమలత, తిప్పేస్వమి, బుదురు తిప్పేస్వమి, బత్తుల రఘు తదితరులు పాల్గొన్నారు.?

# ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు త్వరలో బుద్ధి చెబుతారు...

**- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని తూట్లు పొడుస్తున్న కూటమి ప్రభుత్వం...**

**- కాంగ్రెస్ ప్రభుత్వంలో 20 సంవత్సరాలు గ్రామీణ కుటుంబాలకు మేలు జరిగాయి..**

**- గౌని ప్రతాప్ రెడ్డి..**



**రాయదుర్గం – సూర్య వాస్తవం, డిసెంబర్ 31 :** కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వానికి త్వరలో ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైనదని రాయదుర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ గౌని ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గౌని ప్రతాపరెడ్డి మాట్లా డుతూ... పేద ప్రజల జీవితాల్లో సంజీవిని లాంటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 20 సంవత్సరాలు క్రితం ప్రతి గ్రామీణ కుటుంబాలకు మేలు చేర్చడానికి ఏర్పాటు చేసిందన్నారు. ఇలాంటి పేద ప్రజలకు మహాత్మా గాంధీ సంజీవిని తూర్పు పోడుస్తున్న ప్రభుత్వాలపై ప్రజలు కన్నీరు చేసి ప్రజా ఉద్యమం చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. చరిత్రలో శాశ్వతంగా నరేంద్ర మోడీ అత్యంత చీకటి రోజు గోడ్సే వారసులైన ప్రధానమంత్రి మహాత్ముని సందేశాన్ని ఆదర్శాలని అవమానించిన దేశద్రోహిగా చరిత్రలో చీకటిలో నరేంద్ర మోడీ నిలిచిపోతారని రాయదుర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ గౌని ప్రతాపరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# ఎమ్మెల్యే విజయశ్రీని కలిసిన ఉయ్యాల ప్రవీణ్ కుమార్





**నాయుడుపేట – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** సూళ్లూరుపేట నియోజకవర్గ రాజకీయాల్లో జనసేన పార్టీ చురుకైన పాత్రను మరోసారి స్పష్టంగా చూపిస్తూ, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కుమార్ నూతన సంవత్సర సందర్భంగా సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డా.నెలవల విజయశ్రీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు జనసేన పార్టీ నాయకులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. అభివృద్ధి పథంలో సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని ముం దుకు నడిపిస్తూ, ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే విజయశ్రీ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విశేష ఆదరణ పొందుతున్నారని జనసేన నాయకులు పేర్కొన్నారు.ప్రజాసేవే లక్ష్యంగా కొనసాగుతున్న ఎమ్మెల్యే విజయశ్రీ సేవలు ప్రశంసనీయమని, నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగంగా సాగాలని ఆకాంక్షిస్తూ ఉయ్యాల ప్రవీణ్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఆమె మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని జనసేన పార్టీ తరఫున ఆకాంక్షలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ సీనియర్ నాయకుడు అట్ల కృష్ణారావు, నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గిండి సతీష్, కామిరెడ్డి కేశవరెడ్డి, కుందం సహకార సంఘం డైరెక్టర్ గురునాధం పాల్గొన్నారు. అలాగే పెళ్లకూరు మండల అధ్యక్షుడు మల్లం విజయ్, మండల ఉపాధ్యక్షుడు కుంపటి శ్రీను, జనసేన నాయకులు శోభన్ సందీప్, తాళ్లరెడ్డి శ్రీనివాస్, జ్యోతిష్, వీర మహిళలు రోహిణి, సల్మా హాజరయ్యారు.

# గుత్తి శాంతిప్రియ ఆసుపత్రిలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్న వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తల

**గుత్తి – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** గుత్తి పట్టణంలో శాంతిప్రియ ఆసుప త్రి లో డాక్టర్ శాంతి ప్రియ ఆధ్వ ర్యంలో వైసిపి నాయకులు మరియు కార్యకర్తలతో పరస్పర సమావేశం జ రిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అ తిథిగా వైసిపి యువనాయకుడు మంజునాథ్ రెడ్డి హాజరు అయ్యారు. గుత్తి మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూ ర్ భీ,గుత్తి మాజీ పట్టణ కన్వీనర్ హుస్సేన్ పీరా,వైస్ చైర్మన్ బిందె వ రలక్ష్మి, గుత్తి వైసిపి పట్టణ కన్వీనర్ కప్పల బండ మధుసూదన్ రెడ్డి,పం చాయితీరాజ్ వింగ్ అధ్యక్షుడు సి.వి.రంగా రెడ్డి,మల్లయ్య యాదవ్,సుభా ష్ రెడ్డి,నాయకులు కార్యకర్తలుపా ల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాంతి ప్రియ మాట్లాడుతూ ప్రతి సం వత్సరంలాగే ఇప్పుడు కూడా గెట్టు గెదర్ నిర్వహించామని తెల్పారు. రాబోవు ఎన్నికలలో వైసీపీ పార్టీ విజయానికి కృషి చేద్దాం,ప్రతి ఒక్క రికి ప్రత్యేకంగా ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపు తూ ఈ కార్యక్రమం సమాచారం తెల్పిన వెంటనే అందరూ ఇక్కడికి వి చ్చేసిన యువనాయకులు మంజునాథ రెడ్డికి గుత్తి వైసిపి పట్టణ కన్వీన ర్,మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,మ ల్లయ్య యాదవ్,రంగరెడ్డి,రంగస్వా మి,కౌన్సిలర్లకు,షఫీలతో పాటు కా ర్యకర్తలకు కృతజ్ఞతలకు తెల్పారు. మంజునాథ రెడ్డి నాయకులు,కార్య కర్తలతో కలిసి కేక్ కట్ చేసి అందరికి ముందస్తు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో పాల్గొన్న వైసీపీ నేతలు మా ట్లాడుతూ మనం రాబోవు రోజుల్లో మన నాయకుడు వైఎస్ జగన్ మో హన్ రెడ్డి నాయకత్వంలో గుంతకల్లు వైసిపి సమన్వయ కర్త,మాజీ ఎమ్మె ల్యే వెంకట రామిరెడ్డి సూచనలతో తి రిగి వైసిపి పార్టీ విజయానికి అవసర మైన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చే సుకోవాలని అభిప్రాయ పడ్డారు.మన సంక్షేమ పథకాలు మన నేతకు శ్రీ రామ రక్ష అని తెల్పారు.



# ఫలించిన కాలవ ప్రయత్నం

**_ గోనబావి బాలికల ఆశ్రమ పాఠశాలకు రూ.12.27 కోట్లు మంజూరు**

**రాయదుర్గం – సూర్య వాస్తవం, డిసెంబర్ 31 :** అర్ధాంతరంగా ఆగిపోయిన గోనబావి బాలికల ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.12.27 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర వెనకబడ్డ తరగతుల సంక్షేమ శాఖ సంచాలకులు నిధులు మంజూరు చేస్తూ జిల్లా అధికారులకు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గోనబావి బాలికల ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణాలను పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్రంగా ప్రయత్నిస్తూ వస్తున్నారు. గత ఏడాది సెప్టెంబర్ లో బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి సవితమ్మను గోనభావికి ఆహ్వానించి పాఠశాల పరిస్థితిని వివరించారు. 2016లో ప్రభుత్వం ఆశ్రమ పాఠశాల మంజూరు చేయగా... 2017లో రూ.24కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో రూ.11.73 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాలు చేపట్టారు. అనంతరం 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం గోనబావి ఆశ్రమ పాఠశాల నిర్మాణ పనులను పూర్తిగా ఆపించింది. ఐదేళ్ల పాలనలో నయా పైసా కూడా విడుదల చేయలేదు. భవన నిర్మాణాలకు అవసరమైన విధులు కేటా యించాలని విన్నవించారు. ఎమ్మెల్యే విన్నపం మేరకు ముఖ్యమంత్రి, మంత్రి సానుకూలంగా స్పందించారు. గోనబావి ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అవసరమైన నిధుల కేటాయింపుకు ఆదేశాలు ఇచ్చారు. దాంతో బీసీ వెల్ఫేర్ శాఖ డైరెక్టర్ ఈనెల 29న రూ.12.27 కోట్ల మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నిధుల మంజూరు తో ఆర్ధాంతరంగా ఆగిన భవన నిర్మాణ పనులు త్వరలో పునః ప్రారంభం కానున్నాయి. నిధుల మంజూరులో వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తాజా అంచన వ్యయం రూ.35.73 కోట్లకు చేరుకుంది.

# అనధికారిక పైప్‌లైన్లపై చర్యలు

**-ఈఓఆర్డీ చంద్రమౌళి**



**కనేకల్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 31:** కణేకల్ మండలం బ్రహ్మసముద్రం గ్రామంలో అనాధికారికంగా పైప్‌లైన్లు వేస్తూ, గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేయకుండా పనులు నిర్వహిస్తున్న ఘటనపై కణేకల్ మండల పరిషత్ ఈఓఆర్డీ చంద్రమౌళి స్పందించారు. అఖిల భారత యువజన సమాఖ్య నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. గ్రామ పాతూరు ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా, ఎస్టిమేషన్ లేకుండా పైప్‌లైన్లు వేస్తూ ఇంటి మురికి నీటిని ఇతర ప్రాంతాలకు మళ్లించడం వల్ల స్థానికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు అధికారులకు తెలిపారు. ఈ విధమైన చర్యల వల్ల గ్రామంలో గొడవలు తలెత్తే పరిస్థితి ఏర్పడుతోందని, గతంలో కూడా ఇలాంటి సమస్యలు చోటుచేసుకున్నాయని వారు ప్రజలుఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఈఓఆర్డీ చంద్రమౌళి మాట్లాడుతూ, ఎవరి ఇష్టానుసారం వారు గ్రామపంచాయతీ పరిధిలో తవ్వకాలు చేయడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. పైప్‌లైన్ పనులు ప్రభుత్వ, గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం మాత్రమే నిర్వహించాలన్నారు. పైప్‌లైన్ పనులకు సంబంధించి అవసరమైన ఎస్టిమేషన్ ఇంజనీర్లను తానే పంపిస్తానని, ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ చంద్రమౌళి, గ్రామ సచివాలయ సిబ్బంది, ఏఐవైఎఫ్ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )